ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543 ఉదయం ** TELEPHONE : 4343

మిల్లు అమ్మకమునకు సిద్ధముగానున్నది

గుడివాడ దగ్గర పనంపూడిలో రైసు మిల్లు వర్కింగు కండిషనులో అమ్మకమునకుగాని, అద్దెకుగాని కలదు. బ్లాకు స్టోను ఇంజను 22 H.P., నవశేటరు 32 గూళ్ళు బోను వీటి అనుకూలమైన అన్ని సామానులు, పక్కా షెడ్డు కలవు. కావలసినవారు

శ్రీ వెంకటసత్యనారాయణ టింబరు డిపో, గుడివాడ (బస్సుస్టాండు ఎదురుగా) వివరములు తెలిసికొనవచ్చును.

ఇట్లు,
బొబ్బా రాజేంద్రప్రసాదు.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 274 విజయవాడ, ఏప్రిల్ 7, 1969 సోమవారం 6 పేజీలు 12 పైసలు

శ్రీమతి (స్త్రీల మాస పత్రిక)
ఎడిటర్ : డి. కృష్ణకుమారి
ఏప్రిల్ సంచిక వెలువడింది.
స్త్రీలకు విజ్ఞాన వినోదాల నందించే విశిష్టమైన శీర్షికలు, కథలు, కార్టూన్లు, బోర్డు పద్దెరాలతో, త్రివర్ణ ముఖ చిత్రం. 1/2 డెమ్మీ 128 పేజీలు. వెల : 1-00.
ఏజెంట్లు లేనిచోట్ల ఏజెంట్లు కావాలి.
శ్రీమతి, స్త్రీల మాస పత్రిక,
విజయవాడ - 2.

తెలంగాణా జిల్లాలలో 200 మందికి పైగా నాయకుల అరెస్టు

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద శ్రీ మదన్ మోహన్, శ్రీ మల్లిఖార్జున్‌ల నిర్బంధం

ప్రస్తుత పరిస్థితిలో ఉన్నతస్థాయి సభవల్ల ఫలితం సందేహాస్పదమని చెన్నారెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 6—

హైదరాబాద్‌నగరంలో సహా మొత్తం తెలంగాణా జిల్లాలలో నిన్న రాత్రి నుంచి నేటి ఉదయం వరకు సుమారు 204 మంది వ్యక్తులను ముందు జాగరూక చర్యగా పోలీసులు అరెస్టు చేసినట్టు నే దిక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమంతో సంబంధమున్న నాయకులను పెద్ద ఎత్తున అరెస్టు చేయడం వల్ల ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిన దృష్ట్యా, పదవ తేదీన ప్రధాని ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి సమావేశం వల్ల ఫలవంతమైన ప్రయోజనం సిద్ధించే విషయం సందేహాస్పదంగా వున్నదని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు ఆందోళన వెలిబుచ్చారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్న తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ మదన్ మోహన్, రాష్ట్ర ఎస్.ఎస్.పి. నాయకుడు శ్రీ నరసింహారెడ్డి, సిపిఎస్ ప్రెస్ కార్యదర్శి శ్రీ సి ఎల్లన్న, సిపిఐ విద్యార్థి నాయకులు శ్రీ ఆలీల్ బాషా, శ్రీ కుందేటి [illegible] [illegible] శ్రీ [illegible] 18వ తేదీ నుంచి [illegible] అరెస్టులు [illegible] ఇన్నారు.

శ్రీ మదన్ మోహన్, శ్రీ [illegible] [illegible] 151వ సెక్షన్ [illegible]

[illegible] ఇంకా [illegible] తెలంగాణా [illegible] ఉద్యోగి [illegible] నుంచి [illegible] ఒక [illegible] కార్యాలయాలకు [illegible] పద్ధతిగా అరెస్టు చేయడం జరిగింది.

ఒక ఇండిపెండెంట్ ఎం. ఎల్. ఎ. శ్రీ టి. పురుషోత్తమరావుతోసహా 41 మందిని ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టు చేయగా, 163 మందిని ప్రివెంటివ్ సెక్షన్ల క్రింద అరెస్టు చేశారు.

జిల్లాలవారీగా అరెస్టయిన వారి సంఖ్యను ఈ క్రింది ఇస్తున్నాము.

ఆదిలాబాద్ 44, హైదరాబాద్ జిల్లా మూడు, ఖమ్మం 28, కరీంనగర్ 7, మహబూబ్‌నగర్ 5, మెదక్ 48, నల్గొండ 28, నిజామాబాద్ 33, వరంగల్లు 7, హైదరాబాద్ నగరం 7.

శ్రీ చెన్నారెడ్డి ప్రకటన

శ్రీ చెన్నారెడ్డి పత్రికల్ల సంతకాలతో మాట్లాడుతూ, ఉన్నతస్థాయి చర్చలు ప్రధాన లక్ష్యం. రాష్ట్ర ప్రజలలో స్నేహ, సహృద్భావ వాతావరణాన్ని సృష్టించడమేనని, అయితే ఈ విధంగా పెద్ద ఎత్తున అరెస్టులు చేయడంవల్ల అట్టి వాతావరణం ఏర్పడ జాలదని ఆయన అన్నారు.

ఈ పద్ధతిగా అరెస్టులు చేయడం కోరదగినదేనని ఆయన అన్నారు.

ప్రత్యేక తెలంగాణా ఆందోళనతో సంబంధమున్న లెజిస్లేటర్లు, సమితి అధ్యక్షులు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ విధంగా ఎదాని ఏర్పాటుచేసిన ఉన్నత స్థాయి చర్చలు జరగనున్న సందర్భంలో

(మిగతా 4 వ పేజీలో)

నిజాం కాలేజీ వద్ద సంతాప సభ

సికింద్రాబాద్‌లో మొన్న పోలీసులు కాల్పులు జరపగా మరణించినవారి పట్ల సంతాపం వ్యక్తంచేసే నిమిత్తం నేటి ఉదయం నిజాం కాలేజీ ఆవరణలో విద్యార్థుల కార్యాచరణకమిటీ ఆధ్వర్యాన సంతాప సభ జరిగింది. ప్రత్యేక తెలంగాణా కోసం ఎన్నిత్యాగాలకైనా సిద్ధం కావాలని ఎలిన బూనారు.

కాంగ్రెసు జనరల్ సెక్రటరీ శ్రీ పి. నరసింగరావు, విద్యార్థి నాయకుడు శ్రీ మల్లి ఖార్జున్‌లు ఈ సభలో ప్రసంగిస్తూ, ప్రత్యేక తెలంగాణా సాధనకోసం ఎన్నిత్యాగాలకైనా సంసిద్ధంకావలసిందిగా విద్యార్థులను ఉద్బోధించారు. ప్రాణాలను త్యాగం చేసిన వారందరికీ, ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు నిమిత్తం స్మారక చిహ్నం కాగలదని వారు పేర్కొన్నారు.

సమావేశం ముగిసిన తరువాత విద్యార్థులు ప్రదర్శనగా వెళ్ళిపోయారు.

నిజాం కాలేజివద్దనూ పెట్రో ఆర్. టి. సి. బస్సులను, సమావేశం జరగడానికి గంట ముందుగానే, దాదాపుగా చప్పున రద్దు చేయడం జరిగింది.

నేటి పరిస్థితిని ఎదుర్కొనే నిమిత్తం పోలీసులు గట్టి ఇంతోబస్తును చేశారు. సమావేశం ముగిసిన తరువాత తమ తమ పాఠశాలకు వెళుతున్న విద్యార్థుల వెనుకనే పైలెట్ వ్యానులు నడిచాయి.

నగరంలో కీలక ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. సాయుధ సంరక్షక పోలీసు బాహాలు నగరంలో తిరుగుతున్నవి.

204 మంది అరెస్టు : అధికార వర్గాల వెల్లడి

నిన్న రాత్రినుంచి నేటి ఉదయం వరకు 204 మందిని అరెస్టు చేసినట్టు అధికార వర్గాలు చెప్పాయి.

శ్రీ మాడపాటి హనుమంతరావు కారుపై రాళ్లు

హైదరాబాద్, ఏప్రిల్ 6—లోగడ హైదరాబాద్ రాష్ట్రంలో, ఆంధ్ర ప్రతిపత్తి ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన నాయకుడు శ్రీ మాడపాటి హనుమంతరావు కారుపై నేడు విద్యార్థి ప్రదర్శకులు రాళ్లు విసిరారు. అందువల్ల ఆయన నివాసం వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

సికింద్రాబాదు పోలీసు కాల్పులలో గాయపడిన వ్యక్తులు

శ్రీ వి.బి. రాజు, శ్రీ పిడతల రంగారెడ్డి పరామర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 6 — సికింద్రాబాదులో మొన్న పోలీసుల కాల్పులలో గాయపడి, ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు, శాసనమండలి అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి నిన్న ఉదయం పరామర్శించారు.

అనంతరం వారికి రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ, వైద్య శాఖ డైరెక్టరీ డాక్టరీ ఎ. భూషణరావులు స్వాగతం చెప్పారు.

సికింద్రాబాద్ కాల్పులపై న్యాయ విచారణకు తిరస్కృతి

సికింద్రాబాదులో మొన్న రాత్రి పోలీసులు జరిపిన కాల్పులపై న్యాయ విచారణ జరిపించడానికి హోంశాఖ కార్యదర్శి తిరస్కరించారు. న్యాయవిచారణ జరిపించడం, రాష్ట్ర వ్యవహారాలలో జోక్యం చేసుకోనడమే కాగలదని ఆయన చెప్పారు.

21 మంది జనసంఘం నాయకుల అరెస్టు

గవర్నర్ నివాసం ఎదుట 'ధరణ' జరుపుతుండగా పోలీసుల చర్య

శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని ప్రదర్శకుల నినాదాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 6—

శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని బర్తరఫ్‌చేయాలని కోరుతూ రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు శ్రీ జె. వై. నారాయణ నాయకత్వాన నేటి ఉదయం గవర్నర్ నివాసం ఎదుట "ధరణ" ప్రారంభించిన 21 మంది జనసంఘం నాయకులను పోలీసులు తమ కస్టడీలోకి తీసుకొన్నారు.

శ్రీ నారాయణ అరెస్టు కాకముందు ఆయన గవర్నర్ శ్రీ ఖందూభాయ్‌దేశాయ్‌ని కలుసుకున్నారు. తెలంగాణా రక్షణం అమలుకు రాజ్యాంగ బద్ధమైన చర్యలను గైకొనడంజరగగలదని ఆయనకు గవర్నర్ శ్రీ దేశాయ్ హామీనిచ్చారు.

తెలంగాణా రక్షణల అమలుకు ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని కూడా జనసంఘం నాయకులు కోరారు.

తమ కోర్కెలను అమోదించేవరకు అట్టి ప్రదర్శకులు కొనసాగించగలమని వారు గవర్నర్‌కు తెలియజేశారు.

తదుపరి విడిచిపుచ్చుతామని ఉల్లంఘించారని ఆరోపణపై ధరణ జరుపుతున్న జనసంఘం నాయకులను అరెస్టు చేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిని బర్తరఫ్‌చేయాలని వివాదాలుచేస్తూ ధరణ జరుపుతున్న వారిని బలవంతంగా ఎత్తుకొని వ్యాములో పోలీసులు తీసుకొనివెళ్ళారు.

సిఖుల ప్రదర్శన

ఢిల్లీలో బ్రిటిష్ హైకమిషన్ ఆఫీసువద్ద

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 — బ్రిటన్‌లోని వాల్వర్ హాంప్టన్, మిడ్‌లాండ్స్. తదితర ప్రాంతాలలో వివక్షనెదుర్కొన్న సిఖ్ఖులను అవమానాలకు గురి చేస్తున్నందుకు నిరసనగా వేలకొద్దిగా దాదాపు లక్షమంది సిఖ్ఖులు ప్రదర్శన జరిపారు.

ఢిల్లీ గురుద్వారా ప్రబంధక కమిటీ కార్యదర్శి జతేదార్ సంతోఖ్‌సింగ్ నాయకత్వాన అయిదుగురు వక్తృలతో కూడిన ఒక ప్రతినిధివర్గం బ్రిటిష్ హైకమిషన్ కార్యాలయానికి వెళ్ళి, ఎదాని హెచ్. విల్సన్ పేరిట వ్రాసిన ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

బ్రిటిష్ హైకమిషన్ అధికారి ఒకరు వినతి పత్రాన్ని స్వీకరించి, బ్రిటన్‌లో సిఖ్ఖుల సమస్యలను పరిష్కరించడానికి తీసుకొంటున్న చర్యల గురించి రాయబార వర్గానికి వివరించారు.

సిఖ్ఖులు త్వరపడి అట్టి ఆందోళన ప్రారంభించిన విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి అవరోధాలు కలుగగలవన్న భయాందోళనలను అయన వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది.

అకాలిదళ్, గురుద్వారా ప్రబంధక కమిటీల ప్రతినిధులు బ్రిటన్‌లో పత్రికా పరిషత్కారాన్ని కాంక్షిస్తున్న వివిధ సంఘాలు, అధికారులు కృషిని బలపరచ గలిగిన ఆశాభావాన్ని అయన వెలిబుచ్చారు.

వాల్వర్ హాంప్టన్ బస్సు రవాణా సంస్థలో పనిచేస్తున్న సిఖ్ఖులు గట్టాలను, ఉద్యోగాలను కలిగివుండడాన్ని ఉటంకిస్తూ వెస్ట్-మిడ్‌లాండ్ అధికారులు తీసికొన్న చర్యల పట్ల మెచ్చుకోలుదాంపు తీవ్ర విచారన వ్యక్తం చేసింది.

సర్వ సేవా సంఘం సమావేశం

తిరుపతిలో ఏప్రిల్‌లో 23 నుంచి 25-వ తేదీ వరకు జరిగేనూచన

వారణాసి, ఏప్రిల్ 6 — సర్వసేవా సంఘం వచ్చే సమావేశం తిరుపతిలో ఏప్రిల్ 23 వ తేదీ వరకు జరుగుతుంది.

దేశం మొత్తంమీద వివిధ పర్యావరణ కార్యక్రమాలలో పాల్గొన్న సుమారు అయిదు వందలమంది కార్యకర్తలు సమావేశానికి హాజరౌతారనుకుంటున్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శ్రీ శంకర రావుదేశ్, ఆచార్యదాదా ధర్మాధికారి, శ్రీ నవకృష్ణ చౌదరి మొదలైన సీనియర్ నాయకులు ఆ సమావేశంలో పాల్గొంటారు

"మీరు మునిసిపల్ ఎలక్షన్లలో ఎలాగూ నెగ్గేది లేదు. మధ్యన కాఫీహౌటళ్లని, కిల్లీ బడ్డీలని బాగుచెయ్యడ మెందుకు? నా మాట విని నామినేషన్ ఉపసంహరించుకోండి."

లోకంతీరు

ఏప్రిల్ 15న సమ్మెకు తెలంగాణా ఉద్యోగుల సంఘం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 6—

తమ కోర్కెలను ప్రభుత్వం దృష్టికి తీసుకొనివచ్చే నిమిత్తం ఏప్రిల్ 15 వ తేదీన సమ్మె చేయాలని తెలంగాణా ఉద్యోగులకు తెలంగాణా సర్వీసెస్ అసోసియేషన్‌ల, యూనియన్‌ల సంయుక్త మండలి నేడు విజ్ఞప్తి చేసింది.

వారి కోర్కెలు ఇవి: హైదరాబాద్ ముల్కీ నిబంధనలను పూర్వం నుంచి పునరుద్ధరించడం, అన్యాయాలు సుప్రీం కోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఉన్నతాధికార సంఘాన్ని నియమించడం ద్వారా తెలంగాణా ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను తొలగించడం, వివిధ శాఖల కార్యాలయాలలోను, సెక్రటేరియట్‌లోను ఉద్యోగాలు 1:1 నిష్పత్తిలో పుంచేటట్లు చేయడం, 1947లో జీతాల సవరణ ప్రాతిపదికపై జీతాల సవరణ; ఉద్యోగులపై భర్యలను విలువవలె చేయడం.

కన్వీనర్ శ్రీ పి. రామ్మనోహర్, రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు శ్రీ వరదాలక్ష్మయ్యరెడ్డి, తెలంగాణా ఎస్.జి.టి.ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వెంకటరెడ్డి, వందయాభై రాష్ట్ర మినిస్టీరియల్ సర్వీసెస్ అసోసియేషన్ (తెలంగాణా విభాగం) కు చెందిన శ్రీ రామనారాయణ్, హైదరాబాద్ ఇంజనీర్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి శ్రీ పి. రాజగోపాల్ తమ కోర్కెలను గురించి వివరిస్తూ తెలంగాణా ఉద్యోగులు తిరిగి తమ హక్కులు పొందడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వాన్ని, పార్లమెంట్‌ను ఒప్పించవలసిన అవసరం ఎంతైనా కలదని చెప్పారు.

ఉద్యోగుల న్యాయబద్ధమైన ఉద్యమాన్ని అణచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దమన నీతిని అవలంబించిన ఎడల, పోరాటాన్ని మరింత ఉధృతం చేయడం మినహా ఇతర మార్గంలేదని వారు స్పష్టం చేశారు.

తెలంగాణా పరిస్థితి

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమీక్ష

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6— కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడు తెలంగాణా పరిస్థితి గురించి సమీక్షించింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆయా పరిస్థితిని గురించి, ముఖ్యంగా ప్రత్యేక తెలంగాణా ఆందోళనను గురించి తన అభిప్రాయాన్ని తెలియజేశారు

"రాష్ట్ర సమైక్యతకు బ్రహ్మానందరెడ్డి వైదొలగాలి"

తెలంగాణా హక్కుల పరిరక్షణ ఉద్యమం నాయకుడు శ్రీ కేశవరావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 6— సమైక్య ఆంధ్రప్రదేశ్ పరిరక్షణకు శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆయన మంత్రి వర్గం వైదొలగాలని కోరుతూ తెలంగాణా హక్కుల పరిరక్షణ కోరం ద్వారా వర్గం నాయకుడు శ్రీ కె. కేశవరావు నేడొక ప్రకటన చేశారు.

రాష్ట్ర విభజనను వ్యతిరేకించాలని ఉద్యమం చేయవలసి అయిన అవసరం ఉంటుందని అయన అన్నారు.

మామిడి అరెస్టులను అయన ఖండిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో పోరాటం రాజకీయ స్థాయిలో జరగాలి కాని పోలీసు దమన విధానాలద్వారా కాదని అయన స్పష్టంచేశారు.

తెలంగాణా ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకుంటున్నారు. ఇది ఓటింగ్ ద్వారా రుజువు కావలసిన అయన అన్నారు. ప్రత్యేక తెలంగాణా వాదులు ప్రజలను ఎదిరించ బయలుదేరారని అయన విమర్శించారు.

రాష్ట్ర సమైక్యతను ప్రోత్సహించే సమావేశాలను ప్రత్యేక తెలంగాణా వాదులు భగ్నం చేయడాన్ని అయన ఖండించారు.

హైదరాబాద్ మిర్యాలగూడ కార్పొరేటర్లలో ప్రముఖుడు నిన్న మాజీ మేయర్ శ్రీ ఎం.ఆర్. భాస్కరరావు, ఎం. యాదగిరి, రహమత్ అలీ, రాజలింగయ్య ప్రభృతులు రాష్ట్ర సైక్యత లక్ష్యాలను నిలబెట్టడానికి ఉద్యమాన్ని సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారని శ్రీ కేశవరావు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ సమైక్యతను పరిరక్షించాలని కోరుతూ బాగలకుంట శ్రీ జైపాల్ రెడ్డి చెప్పిన మేరకు ప్రసంగించారు.

"ప్రత్యేక తెలంగాణా ఉద్యమం హానికరం"

23 మంది మేధావుల సంయుక్త ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 6—

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు ప్రతిపాదన నిరాశా నిస్పృహలతో చేసినటువంటిదని, పెద్ద రాష్ట్రంలో ఉండే ప్రయోజనాలు పోగొట్టుకోవడం ద్వారా తెలంగాణా ప్రాంత ప్రజల ప్రయోజనాలకే అది హానికరమని దాదాపు 23 గురు ఉస్మానియా విశ్వవిద్యాలయ కళాశాలల, అనుబంధ కళాశాలల ఉపాధ్యాయులు, ప్రముఖ డాక్టర్లు, న్యాయవాదులు నేడు చేసిన ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి విడివడినట్టయితే తెలంగాణాలో వెనుకబాటు తనం, నిరుద్యోగం, అభివృద్ధిలో వెనుకబాటు మరింత ఎక్కువౌతుందని వారాభిప్రాయపడినట్లు తెలియజేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు సమస్యను ప్రశాంతంగాను, నిరాశ దృక్పథం లేకుండా అలోచించవలసిందని ప్రత్యేక తెలంగాణా కోరేవారికి వారు విజ్ఞప్తి చేశారు.

1956లో జరిగిన పెద్దమనుషుల ఒప్పందంలోని పాటు లుచిన రక్షణలు అమలు జరపకపోవడమేనని తెలంగాణాలో ప్రస్తుత తీవ్ర పరిస్థితి నిర్మాణమైనదని, లోగడ జరిగిన అన్యాయం తిరిగి జరగకుండాను, భవిష్యత్తులో రక్షించుకొనడానికి నిరవధిక శక్తివంతమైన ఉద్యమంఅవసరమనిదిలో పందేహం లేదని అసంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

జరిగిన పోరాటాలను సమర్థించడానికి ఇతమందు కార్యాచరణకు, ఈ సమస్యను మొత్తాన్ని పరిశీలించవలసిందని, పద్దతులను సూచించడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఉన్నతాధికార కమిషన్‌ను నియమించాలని వారు కోరారు.

రాష్ట్రం మొత్తం ఆర్థికాభివృద్ధికి తీవ్ర కార్యలుగా వెనుకబాటుతనం స్థాయి ప్రాంతాలకు రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలను విభజించాలని, ఆర్థిక అసమానతలను, ప్రాంతీయ అసమానతలను తగ్గించేందుకు అవసరమైన పరిపాలనా వ్యవస్థలో మార్పులు, ప్రత్యేక సంస్థల నిర్మాణం చేయాలని వారు సూచించారు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి పదవులను గురించి పెద్దమనుషుల ఒప్పందంలో పేర్కొనినట్టు అమలు జరగాలని, మొత్తం కోర్కెలను తీర్చడానికి అవసరమైన నిధులకోసం ఆంధ్ర ప్రాంతంలోని మద్య నిషేధాన్ని రద్దు చేయాలని కూడా వారు సూచించారు.

ఆ సంయుక్త ప్రకటనపై ఈ క్రింది వారు సంతకాలు చేశారు. డాక్టర్ ఎస్. అలమ్ ఖందేమరీ, డాక్టర్ ఎస్. యాదగిరి రెడ్డి, శ్రీ పి. వి. సుబ్రహ్మణ్యం, శ్రీ పి. వాగభూషణం, డాక్టర్ టి. శ్రీనివాసరావు, శ్రీ ఎం.శ్రీనివాస్, శ్రీ పి.ఆర్. రామమోహన్‌రావు, డాక్టర్ టి. నరసింహులు, డాక్టర్ కె. టి. నెట్టి, డాక్టర్ ఎం. ఆర్. రాజు, డాక్టర్ వి. వి. ఎల్. నరసింహారావు, శ్రీ ఎం. వి. వి. ఎల్. సుబ్బారావు, శ్రీ ఎం. వి. మహమ్మద్‌రాజు, డాక్టర్ కె. నరసింహారావు, శ్రీ వై. సి. డి. ఎస్. మూర్తి, డాక్టర్ టి. వి. రావు, డాక్టర్ వి. ఎస్. ఎన్. మూర్తి, శ్రీ ఎస్. ఇస్మాయిల్, డాక్టర్ వి. ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ ఎస్. ప్రసాద్, శ్రీ పి. నిర్మల్ బాలాయిత, డాక్టర్ కె. ఎస్. రాజు, డాక్టర్ డాక్టర్ కె. నరసింహారావు, శ్రీ వై. సి. డి. ఎస్. మూర్తి, డాక్టర్ టి. వి. రావు

జులై 21 వ తేదీన చంద్ర మండలానికి మానవుని చేరిక

అమెరికన్ శాస్త్రవేత్త విశ్వాసం

వాషింగ్టన్, ఏప్రిల్ 6— అమెరికా దాడిలు రోదసీ పరిశోధన సంస్థకు చెందిన ప్రసిద్ధ శాస్త్రవేత్త శ్రీ మర్ ఆర్. సెహోలింగ్ మే నెల 18వ తేదీన నిర్వహించనున్న అపోలో-10 ప్రయోగాన్ని విజయవంతమైన ఎడల చంద్రమండలం మీద మానవుడు జులై 21వ తేదీన తొలిసారిగా అడుగు పెట్టడం సాధ్యం కాగలదన్న విశ్వాసాన్ని వ్యక్తపరిచారు.

శ్రీ సెహోలింగ్ రోదసీ పరిశోధనల ప్రముఖపాత్ర వహించారు. అయన మెట్రిక్స్, సర్వేయర్, రేంజర్, అపోలో కార్యక్రమాలు సంబంధించిన సాంకేతిక పరిశీలన బృందాలలో సభ్యుడుగా పనిచేశారు.

శ్రీ సెహోలింగ్ నిన్న పాయింట్ రిచర్డ్ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, అపోలో-10 రోదసీ నౌక మనుషులతో చంద్రమండలానికి అయిదు. ఏడు మైళ్ళ దూరం వరకు ప్రయాణించగలదని, అక్కడ చంద్రమండలం మీద మానవుడు దిగడాన్ని సులభం చేయగలదని భావిస్తున్నట్టు తెలియజేశారు.

అపోలో-11 రోదసీ నౌక చంద్రమండలం మీద వాలడానికి మనుష్యులను దింపడం సాధ్యం కాగలదని విశ్వసిస్తున్నట్టు కూడా అయన చెప్పారు.

న్యాయవాదుల స్మారక చిహ్నంగా ప్రత్యేక లైబ్రరీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6— స్వాతంత్ర్య పోరాట చరిత్రలో 50వ వార్షికోత్సవం సందర్భంగా, వారి జ్ఞాపకార్థం ఈ నెల 15వ తేదీ పరిధిలో వారాలలో స్మారక చిహ్నాలు [illegible] అంతి లేపాలా కాగా ప్రత్యేక లైబ్రరీ దేశంలో విడుదల చేస్తుంది.

1969 ఏప్రిల్ 7 సోమవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర చైత్ర బహుళ పంచమి
పంచమి: సా॥ 1–22 జ్యేష్ఠ: రా॥ 11–35
వర్జ్యం: ఉ॥ 7–29 నుంచి 8–58 వరకు

1969 ఏప్రిల్ 8 మంగళవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర చైత్ర బహుళ షష్ఠి
షష్ఠి: ఉ॥ 10–55 మూల: రా॥ 8–55
వర్జ్యం: ఉ॥ 7–02 నుంచి 8–31 వరకు
రా॥ 8–28 నుంచి 9.55 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

పాడి పంటలు

చెకొస్లొవాకియా

చెకొస్లొవాకియాకు క్రిందటి ఆగస్టులో ప్రారంభమైన కడగండ్లు ఇప్పటికీ తొలగలేదు. ఇప్పటిలో తొలగిపోగలవనే ఆశకూడా ఇటీవలి సంఘటనల వల్ల కానరావడం లేదు.

చెకొస్లొవాకియన్ జట్టు ఈ మధ్య ఐస్—హాకీ పోటీలో రష్యన్ జట్టుపై విజయం సాధించింది. ఈ విజయం రష్యన్ వ్యతిరేక ప్రదర్శనలకు దారితీసింది. క్రీడలలో గెలుపోటములు సాధారణంగా రాజకీయ స్పర్ధలకు కారణం కారాదు. కాని, చెకొస్లొవాకియాలో పరిస్థితి వేరు.

కడచిన ఆగస్టులో చెకొస్లొవాకియాలో కమ్యూనిస్టు సంస్కరణోద్యమాన్ని అణచివేయడానికి వార్సాకూటం సేనలు ఆ దేశంపై దండెత్తాయి. చెకొస్లొవాక్ ప్రజలు ఈ దండయాత్రను తీవ్రంగా ప్రతిఘటించే వారే. కాని, చెకొస్లొవాక్ నాయకులు రక్తపాతాన్ని, తమ దేశ విధ్వంసాన్ని వారించడానికి రష్యన్‌లకు లొంగిపోవలసి వచ్చింది.

చెకొస్లొవాకియాలో ఇప్పటికీ రష్యన్ సేనలు తిష్ఠవేసుకుని వున్నాయి. చెకొస్లొవాకియా తిరిగి సంస్కరణ వాదాన్ని చేపట్టకుండా, కమ్యూనిస్టు కూటం నుంచి విడిపోకుండా చేయడానికే రష్యా తన సేనలను అక్కడ వుంచింది.

ఇది చెకొస్లొవాకియన్‌లకు కంటగింపు కావడంలో ఆశ్చర్యం లేదు. వారిలో స్వాతంత్ర్యేచ్ఛ రగులుతూనే వున్నది. ఒకప్పుడు కమ్యూనిస్టు కఠిన విధానాలను సడలించి, పౌర స్వాతంత్ర్యాలను పునరుద్ధరించడానికి కృషి చేసినందుకు వారు ఎంతగానో అభిమానించిన నాయకులు ఇప్పుడు రష్యన్‌లకు లొంగిపోవడం కూడా వారి ఆగ్రహానికి కారణమైంది.

రష్యన్‌లపై, తమ నాయకులలో కొందరిపై వారి ఆగ్రహావేశాలు, వ్యతిరేక భావమే ఇటీవల క్రీడారంగంలో తమ విజయాన్ని పురస్కరించుకుని పెల్లుబికాయి. దీనితో చెకొస్లొవాక్ నాయకులు తిరిగి పత్రికలు, రేడియో, టెలివిజన్ మొదలైన వార్తా ప్రసార సాధనాలపై ఆంక్షలు విధించారు. సెన్సార్‌షిప్‌ను కఠినం చేశారు. రష్యన్ వ్యతిరేక ప్రదర్శనలు కొనసాగితే తీవ్రతర చర్యలు తీసుకొనవలసి వస్తుందని పార్టీ కార్యదర్శి డూబ్‌చెక్ ప్రజలను హెచ్చరించారు. రష్యన్‌లు కూడా చెక్ నాయకుల పరిస్థితిని అదుపు చేయలేకపోతే సైనికంగా తాము జోక్యం కలుగజేసుకోగలమని బెదరించారు.

ఇది పట్టి బెదరింపు కాదని విరూపించడానికి గాను రష్యా ఇప్పుడు సుమారు 45 వేల సైనికులను చెకొస్లొవాకియాకు తరలించింది. రష్యన్ సేనలు ఇదివరకే అరవై, డబ్బయి వేలవరకు వున్నాయి. ఇప్పుడు కొత్త సేనలు రావడంతో వాటి సంఖ్య లక్షకు పైగా పెరిగింది. చెక్ ప్రజలనే కాక, వారి ప్రస్తుత నాయకులను కూడా భయపెట్టి లొంగదీయడానికి, వీలైతే ఇంకా అగ్ర స్థాయిలో మిగిలి వున్న తన వ్యతిరేకులను తొలగించి తన అనుకూలురను నియమించడానికి రష్యా ఆలోచిస్తూ వుండవచ్చు.

ఏమైనా, సైనికబలంతో, నియంతృత్వ విధానాలతో ప్రజల స్వాతంత్ర్యేచ్ఛను నిర్మూలించడం రష్యాకు సాధ్యం కాదు. స్టాలినిస్టు పరిపాలనా విధానాలను పునరుద్ధరించడం ఈ రోజులలో ఎవరితరం కాదు. రష్యా ఈ సత్యాన్ని

పొగాకు మార్కెట్టులో సంక్షోభం: రైతుల ఆందోళన

పొగాకు మార్కెట్‌లో గత వారంగు దశాబ్దాలుగా ఎన్నడూ లేనంత సంక్షోభం ఏర్పడింది. నేటి ఈ సంక్షోభం గత దశాబ్దపు రెండో సగంలో స్పష్టంగా కండ్లకు కట్టినట్లు కనిపించింది. "ఆంధ్రజ్యోతి" దశాబ్దపు 24 వ లేదీ సంచికలో పొగాకు లోకం ఎదుర్కొననున్న సంక్షోభస్థితిని వివరిస్తూ దీర్ఘమైన, ఓపులమైన వ్యాసాన్ని వ్రాయడం జరిగింది. ఆ విషయాలనే మెమొరాండం రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వవాణిజ్య, వ్యవసాయ మంత్రులకు, కేంద్రంలోని ఆంధ్ర మంత్రులకు, పార్లమెంటు సభ్యులకు పంపించాడు.

దశాబ్దపు మొదటి వారంలో ప్రారంభించి విన్నమొన్న ఢిల్లీ వెళ్ళిన అనేక రాయదార వర్గాలు పరిస్థితులు వివరించి చెప్పాయి. మొదటినుంచి పొగాకు సమస్యల విషయంలో శ్రద్ధగా కృషిచేస్తున్న కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య జనవరి 17 వ తేదీ నుంచి 24వ తేదీవరకు పొగాకు పండించు ప్రాంతాలన్నీ విస్తృతంగా పర్యటించి పరిస్థితులు ప్రత్యక్షంగా చూశారు. పొద్దుపైనంతత్వరలో పొగాకుమార్కెట్ ఎదుర్కొననున్న సంక్షోభాన్నుంచి ఇరుకునపడేందుకు మార్గాన్వేషణ చేస్తామని హామీ ఇచ్చారు.

కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ శ్రీమతి ఎస్. ఎల్. సింగ్లా, గుంటూరు వచ్చి స్థానిక వాణిజ్య వర్గాలతోను, ప్రజాప్రతినిధులతోను, ప్రభుత్వ ప్రతినిధులతోను, సుదీర్ఘ చర్చలు జరిపారు, పోతూ పోతూ, స్పెయిన్ వార్తాదుడిలు మీద 1.5 కోట్ల రూపాయల కొనుగోలు చేయడానికి అన్ని చర్యాలు జరిగాయని. ఈ విషయంలో "వాలియా బ్రదర్సు" అనే ఒక బొంబాయి సంస్థకు ఆ అర్డరు ఇవ్వడం జరిగిందని ఆశగొలిపి వెళ్ళారు.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ డాండేకర్ డైరెక్టరు హైదరాబాదు వచ్చారు. వందలాది వ్యాపారస్తులు హైదరాబాదు యాత్రగా వెళ్ళి మొర పెట్టుకున్నారు. వారుకూడా అలాగే ఆశలు రేకెత్తించారు. ఢిల్లీ వెళ్ళి పరిస్థితులు చర్చించి, అర్థరాత్రి వచ్చేస్తామన్నారు.

ఆంధ్ర శాసనసభలోను, పార్లమెంటులోనుకూడా పలుమారు వచ్చిన కాల్‌అటెన్షన్ తీర్మానాలకు సమాధానం చెబుతూ స్పెయిన్‌కు వార్తర్ డీల మీదపాత పొగాకుల ఎగుమతికి అర్థరు పుండవి. కొత్త పొగాకు విషయమై కొనుగోలుకు ప్రయత్నాలు చేస్తున్నామని ఆశలు గొలుపుతూ, హామీలు యిస్తూ సంక్షోభంలోపడి కొట్టుమిట్టాడుతూ ఆక్రందనలు

శ్రీ
దరువూరి వీరయ్య

చేస్తున్న అభాగ్యులైన పొగాకు రైతాంగం దావకుండా, ప్రతిక్షణం జీవచ్ఛవాలుగా తయారు చేశాయి.

ఇప్పటికే పరిస్థితులు చేయిదాటి పోయాయి. క్వింటాలు రు 500 అమ్మగా పొగాకు రు. 100 లకు గతి లేకుండా వున్నది. విన్న మొన్నే కేంద్ర ప్రభుత్వం మొండిచేయి చూపింది. పరిస్థితి పరిణమించింది.

హామీలివ్వడంలోను, సానుభూతి చూపడంలోను ఏమాత్రమాత్రపు ఆశలు, ఆదియాసలు కల్పించడంలోను, మన కేంద్ర ప్రభుత్వానిది అందవేసిన చేయి.

రెండు సంవత్సరాలుగా మిర్చి ధరలు పడిపోయి, బస్తులు పైతం గిట్టుబాటుగాక మిర్చి ఉత్పత్తిదారులు అనేకమైన కష్ట నష్టాలకు గురి అవుతూ, కనీస ధరలు నిర్ణయించవలసిందిగాను, విదేశ మార్కెట్లను అన్వేషించవలసిందిగాను ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణాలు చేయడం జరిగిన విషయం తెలుసు.

అలాగే నాటు పొగాకు విడుదల కొరకు, క్వింటాలు రు. 175 వరకు అమ్మిన వరకు రు 25 కూడా అమ్మక, రక్షణ కల్పించవలసిందిగా కేంద్రాన్ని కోరడం జరిగింది. అనేకసార్లు ఢిల్లీలో అధికార అనధికార సమావేశాలు జరిగాయి. చివరకు కొంటామన్నారు, అదీ ఇంతవరకు అతీగతీ లేదు.

ఈ ఏటినుంచి వుండనే వున్నది. ఏమిటి గత్యంతరం? రు 135 కోట్ల ఎక్సయిజ్ డ్యూటీద్వారా, రు 235 కోట్ల విదేశమారక ద్రవ్యం. మరి కొన్ని కోట్ల ఎగుమతి సుంకం క్రింద అదాయాన్ని ప్రభుత్వానికి సంపాదించిపెట్టే పనిదీనంది. పొగాకును పండించే రైతులకు రక్షణలేదా? ఇంతవరకు కనిపించకపోతే, సంగీతానికి చింతకాయలు రాలవు, మన కేంద్ర ప్రభుత్వం అంతంతమాత్రాన కుంభకర్ణ నిద్రనుంచి మేల్కొనడమే జరగదు. ఇందుకు ఒక కార్యాదరణ సంఘాన్ని ఎన్నుకొని చురుకుగా పనిని సాగించవలసి వున్నది.

రాష్ట్ర ప్రభుత్వం అంతరంగిక కలహంలో పడి దిక్కుతోచకుండా వున్నది. దానికి ప్రజా సమస్యలు పట్టవు, మామూలురోజులలో నే లేదు, ఇక ఈ పరిస్థితులలో వారితదితరాలు విడుపుకొనడమొక్కటే వారికి కడ్డ ఎదుట ప్రత్యక్ష మవుతున్నది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వంపైన ఆశలు లేవు.

ఇక కేంద్రమా. ఆందోళన జరిగితేనే గాని తెండ్లు తెరవదు. "నిద్రపోయే వాడిని సులభంగా మేల్కొలవవచ్చు గాని, నిద్రపోయినట్లు నటించే వాడిని లేపడం తేలికైన పని కాదు" అనే నానుడి వుండనే వున్నది గదా;

అందుకు బలీయమైనఉద్యమాన్ని కొనసాగించాలి ఉద్యమ నిర్వాహణకు పట్టుదల, దీక్ష, ప్రజాపేరాసు రక్షిగల కార్యాచరణ సంఘాన్ని ఎన్నుకొనవలసి వున్నది.

ఇందుకు గాను పొగాకు రైతుల సదస్సును ఏప్రిల్ రెండవ వారంలో. గుంటూరులో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చురుకుగా సాగిస్తున్నాము. తేదీ, స్థలం త్వరలో ప్రకటించబడుతాయి.

భారతదేశంలో ప్రతిపంట అభివృద్ధి

మన దేశంలో ప్రస్తుతం 80 లక్షల హెక్టారుల భూమిలో ప్రతి పంటను పండిస్తున్నారు. దీనిలో సుమారు 12.8 లక్షల హెక్టారుల భూమికి నీటిపారుదల వసతి వున్నది. తక్కిన 67.2 లక్షల ఎకరాలలోని పంట వర్షంపై ఆధారపడవలసి వుంది. దీనిలో వర్షం నెలకు తగినంతవర్షం లభించగా తక్కిన నేలకు తక్కువ వర్షము లభిస్తున్నది.

సాధారణ మన దేశంలో 500 కోట్ల రూపాయల ఖరీదుచేసే 60 లక్షల టన్నుల ప్రతి ఉత్పత్తి అవుతున్నది. ఈ ప్రతితో తయారుచేసిన వస్త్రాలు, ముడిప్రతి, ప్రతిగింజల పిండి మొదలైన ఎగుమతి ద్వారా సాధారణ సుమారు 80 కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం లభిస్తున్నది.

ఇప్పటికే గరిష్ఠపరిమితి నేలలో ప్రతిని పండిస్తున్నాం. అందుచేత ప్రతిని పండించే భూమిని గురించుటకు అవకాశం లేదు. అందుచేతనే ప్రతి హెక్టారులోను ఎక్కువ పంట పండించుటకు తగిన చర్యలు తీసుకోవాలి. దీనికై ప్రస్తుతం అమలులోవున్న ప్యాకేజీపథకాలను మరింత ఎక్కువగా అమలుపరచవలసి వున్నది. అంతేకాక, నిశ్చయంగా వర్షం లభించే ప్రాంతాలలో కూడా ప్యాకేజీ పథకంను అమలుపరచవలసివున్నది. ఒక మోస్తరుగా వర్షం లభించే ప్రాంతాలలో కూడా ప్యాకేజీ పథకంను పాక్షికంగా ప్రవేశపెట్టి ఎరువులను వుపయోగించి సస్యపరిరక్షణ చర్యలను అమలుపరచవలసి వున్నది.

కొత్తగా సీటిపారుదల వసతిని కలిగించిన భూములలో సస్యపరివర్తన పద్ధతిని అవలంబించునప్పుడు ఒక పంటగా ప్రతిని కూడా ప్రవేశపెట్టి పరిశీలనలను గమనించవలసి వున్నది.

పై విషయాలను దృష్టిలో పెట్టుకొని నాలవ ప్రణాళిక అంతమగు సమయానికి (1973–74 నాటికి) ప్రతి ఉత్పత్తి లక్ష్యం 81,07,000 బేళ్ళుగా నిర్ణయించబడినది. (ఒక్కొక్క బేలు 180 కి॥గ్రా॥ బరువు వుంటుంది) 1968–69 లో మన దేశపు మొత్తం ప్రతి ఉత్పత్తి 67,00,000 బేళ్ళుకాగా, ఆంధ్రప్రదేశ్ ఉత్పత్తి 2,30,000 అదేవిధంగా నాలవ ప్రణాళిక అంతమునకు ఆంధ్రప్రదేశ్ లక్ష్యం 3,47,300 బేళ్ళు.

దేశ కాల పరిస్థితులు అనుకూలంగా వున్న ఋతువులో 1–1/16 అం॥ పొడవు పోడవుండే ప్రతి విషయంలో మనదేశము స్వయంసమృద్ధిగానే వుంది. 1–1/16 అం॥ నుంచి 1–3/15 అం॥ పొడవు పోడ ప్రతి విషయంలో ప్రస్తుతం కొరతగా వుంటే 3లక్షల బేళ్ళ ప్రతి మన దేశంలో రూపొందించిన కొత్త ప్రతి రకముల ద్వారా ఉత్పత్తి చేయవచ్చును. అయితే, ప్రతికూలవాతావరణ పరిస్థితులలో తగినంత ప్రతి అందుబాటులో వుండుటకు వీలుగా 1.5 లక్షల బేళ్ళ ప్రతిని ఎగుమతిచేసుకొనవలెనని నిర్ణయించబడినది. ఎక్కువ పొడవు పోడ (1–3/16 అం") కలిగిన ప్రతిని మాత్రం ఇప్పటివలెనే 3 లక్షల బేళ్ళను దిగుమతి చేసుకొనుటకు నిర్ణయించబడినది.

కొత్త ప్రతి రకాల విత్తనములు ఉత్పత్తి జాతీయ విత్తనముల సంస్థ ద్వారా కొనసాగగలదు. సస్య సంరక్షణ పథకం క్రింద చీడను, తెగుళ్ళను అరికట్టుటకై ప్రస్తుతం పారి విరివివేయకుండా క్రమంగా తగ్గించే పద్ధతి అమలుపరచబడుతుంది.

పొడుగు పోచల రకపు ప్రతిని విరివిగా పండించుటకు అనువుగా జాతీయ డిమాన్స్ట్రేషన్ పథకములు అమలుపరచబడతాయి. దీనికై ఖర్చులను పూర్తిగా కేంద్రప్రభుత్వమే భరిస్తుంది. వర్షాధారముతో ప్రతిని పండించే ప్రాంతాలలో సస్య సంరక్షణ పద్ధతులను అమలు పరచుటకై ఇతోధికమైన శ్రద్ధ వహించబడుతుంది.

మేరి రకపు ప్రతిని పండించుటలో సస్యసంరక్షణకు, ఇతర కార్యకలాపములకు రైతులు ఎక్కువపెట్టుబడి పెట్టవలసి వచ్చుటచే దీనికి తగినంత ధర లభించునట్లు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొనవలసి వుంది. అదే విధంగా ప్రతిగింజలకుకూడా తగిన ధర నిర్ణయించవలసివున్నది.

స్వల్ప వ్యవధిలో పండే ప్రతి రకాలను, ఎరువులను వాడినకొలదీ ఎక్కువ పంట నిచ్చే ప్రతిరకాలకు, మేలిరకపు ప్రతి విత్తే ప్రతి గింజకు, వాతావరణ పరిస్థితులను దృష్టిలోకొని [illegible] అత్యధికమైన పంటలనిచ్చే [illegible] కాటను పండించుటకు ఇదివరకు కంటే ఎక్కువగా పరిశోధనలు కొనసాగవలసి వున్నది.

ధరలు కొనసాగవలసి వున్నది. దీనికై ఒక క్రమ పద్ధతిని దేశ వ్యాప్తంగా డిమాన్స్ట్రేషన్ పథకముల ద్వారా సమన్వయీకృత పద్ధతిని పరిశోధనలు కొనసాగవలసి వున్నది ఇంతే గాక ఈనాడు ప్రవేశపెట్టబడిన కొత్త రకములను వర్షాధారముతో ప్రతిని పండించే ప్రాంతములలో కూడా పండించి పరిశీలను చూడవలసివుంది, నాల్గవ ప్రణాళికా కాలంలో ప్రతి ఉత్పత్తి విషయంలో మన దేశం స్వయంసమృద్ధిని పొందింపగల దని ఆశించవచ్చును.

[ఐ. సి. ఎ. ఆర్.]

ఎగుమతి పథకాల అమలులో వాణిజ్య నౌకా సంస్థల పాత్ర

కేంద్ర రవాణాశాఖ స్టేట్ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య వివరణ

బొంబాయి, ఏప్రిల్ 6— భారతదేశపు ఎగుమతి పథకాలను అమలుజరపడంలో వాణిజ్య నౌకాసంస్థలు ఎక్కువగా ప్రత్యక్ష సంబంధముందని, దేశఆర్థిక సుస్థిరతకు, అభివృద్ధికి ఆ పథకాలు అమలు దాలా ముఖ్యమని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, పిస్పింగ్, రవాణా శాఖల స్టేట్ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య విన్న ఇక్కడ చెప్పారు.

ఇప్పుడు పెద్ద బాధ్యత నెత్తిపై ఉన్నదని, జాతీయ నిర్మాణ బాధ్యతలలో, ముఖ్యంగా ఎగుమతుల అభివృద్ధిలో తమ వంతు కర్తవ్యం నిర్వహించేందుకు వాణిజ్య నౌకా సంస్థలు ప్రతిజ్ఞ తీసుకోవాలని అయన చెప్పాడు.

అరవ జాతీయ వాణిజ్య నౌకల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్సవానికి శ్రీ రఘురామయ్య ముఖ్య అతిథిగా వచ్చారు. వాణిజ్య నౌకా శిక్షణ సంస్థను గోవాలో ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించిందని కూడా అయన తెలియజేశారు.

శ్రీ కామరాజ్ మద్రాస్ ప్రయాణం వాయిదా

తెలంగాణా సమస్యపై ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొనడానికి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6— కాంగ్రెస్ సమన్వయ కమిటీ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ తొమ్మిదవ తేదీన ఇక్కడనుంచి బయలుదేరి మద్రాస్ వెళ్ళవలసి వున్నది. అయితే, తెలంగాణా సమస్యపై చర్చకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పదవ తేదీన ఏర్పాటుచేసిన ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొనవలె మిత్రం శ్రీ కామరాజ్ తన ప్రయాణాన్ని ఒకటి లేదా రెండు రోజులు వాయిదా వేసుకున్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి ఆహ్వానం మేరకు శ్రీ కామరాజ్ ఈ సమావేశానికి

తెలంగాణా రక్షణల అమలుకు చర్యలు

కేంద్ర ప్రభుత్వానికి కమ్యూనిస్టు నాయకుల సూచనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6—తెలంగాణా రక్షణలను పటిష్టమైన ప్రతిపత్తిని కల్పించే నిమిత్త రాజ్యాంగాన్ని సవరించడానికి సత్వర చర్యలు గైకొనడం జరగగలదని కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని కమ్యూనిస్టు నాయకులు మొన్న లోకసభలో తెలంగాణా సమస్యపై జరిగిన చర్చలో విజ్ఞప్తిచేశారు.

ఆ విధంగా "పక్షపాతమైన వాతావరణా"న్ని సృష్టించిన తరువాత, తెలంగాణా రక్షణల అమలుకు ఈ క్రింది చర్యలు గైకొనాలని వారు సూచించారు;

1. ఇంతవరకు అర్థు కాకుండా వున్న తెలంగాణా మిగులు నిధులను, ప్రాంతీయ పంపిణీ ప్రతిపాదనలకు అనుగుణంగా రానున్న అయిదేళ్ళ కాలంలో తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి వినియోగించాలి.

2. తెలంగాణా రెవిన్యూలను ఇతర పథకాలకు మళ్ళించకుండా, తెలంగాణా అభివృద్ధి పథకాలకు మాత్రమే వినియోగించాలి.

3. తెలంగాణాకు అత్యంత ముఖ్యమైన జహీరాబాద్ పారిశ్రామిక కేంద్రం పరిధిలో ప్రాజెక్టులను వెంటనే చేపట్టాలి. వరంగల్‌లో స్థానిక పరిశ్రమలను కాకతీయ యూనివర్శిటీతో సహా అనేక విద్యా సంస్థలను తెలంగాణాలో నెలకొల్పడానికి సత్వర చర్యలు గైకొనాలి.

మత కలహాలలో ఏడుగురి మృతి

ఉత్తరప్రదేశ్‌లో

లక్నో, ఏప్రిల్ 6— అజమ్‌ఘర్ జిల్లా సుమనార్ భంజన్‌వద్ద ఇటీవల జరిగిన మత కలహాలలో ఏడుగురు వ్యక్తులు తమ ప్రాణాలు కోల్పోయారని, మరికొంతమంది గాయపడ్డారని ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర కార్యాలయానికి జిల్లాగా అందిన వివేదికనుబట్టి తెలుస్తున్నది.

ఆ సందర్భంగా ఇంతవరకు భారతీయ క్రాంతిదళ్ పక్ష శాసన సభ్యుడు శ్రీ హసీబ్ అర్ రెహం బోమానితో సహా రెండు వందల యాభైమందికిపైగా వ్యక్తులను అరెస్టు చేశారు.

ప్రస్తుతం పరిస్థితి మామూలుగాఉన్నదని, జాతీయ నిర్మాణ బాధ్యతలలో, ముఖ్యంగా ఎగుమతుల అభివృద్ధిలో తమ వంతు కర్తవ్యం నిర్వహించేందుకు వాణిజ్య నౌకా సంస్థలు ప్రతిజ్ఞ తీసుకోవాలని అయన చెప్పాడు.

"పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలి"

తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ కమిటీ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" వార్తావిది)

హైదరాబాద్, ఏప్రిల్ 6— నిజాంద్రాబాద్‌లో మొన్న రాత్రి పోలీసులు కాల్పులు జరపడాన్ని తెలంగాణా విద్యార్థుల కార్యాచరణసమితి విన్న తీవ్రంగా ఖండించింది. పోలీసుకాల్పులపై వెంటనే న్యాయవిచారణ జరిపించాలనికూడా కమిటీ కోరింది.

కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, ప్రస్తుత ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలనికూడా కమిటీ కోరింది.

శ్రీ బద్రి విశాల్ పిట్టి ప్రకటన

నిజాంద్రాబాద్‌లో మొన్న రాత్రి పోలీసులు కాల్పులు జరిపినందున బాధ్యులైన, పోలీస్ కమిషనర్ శ్రీ బి. ఎస్. కర్నాణ రావును, మరి ఇద్దరు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్. ఎస్ పి. నాయకులు శ్రీ బద్రి విశాల్ పిట్టి విన్న కోరారు.

పోలీసు కాల్పులపై వెంటనే న్యాయవిచారణ జరిపించాలనికూడా అయనకోరారు.

ప్రత్యేక తెలంగాణాకు న్యాయవాదుల సమర్థన

ప్రత్యేక తెలంగాణా కోర్కెను సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ విన్న సమర్థించింది. తెలంగాణా ప్రజల న్యాయయుతమైన కోర్కెల సాధనకు ప్రత్యేక తెలంగాణా అత్యవసరమని వారు పేర్కొన్నారు.

ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రస్తుత మంత్రివర్గాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని విన్న జరిగిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ప్రధానికి, రాష్ట్రపతికి బార్ అసోసియేషన్ సూచించింది.

నిజాంద్రాబాద్‌లో పోలీసులు జరిపిన కాల్పులను కూడా వారు తీవ్రంగా ఖండించారు.

తెలంగాణా న్యాయవాదుల సభ

తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలకు చెందిన తెలంగాణా న్యాయవాదుల సదస్సు 13వ తేదీన ఇక్కడ జరపాలని సంకల్పించారు. తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి అవశ్యకతను గురించి ఈ సదస్సులో

పశు వ్యాధులు

వేసవి సమీపించింది. ఈ ఎండ వేడిమికి పశువులు హెచ్చుగా నీటిని త్రాగుతాయి కావున నీటికి కొదవలేనిది నీటిని త్రాగించాలి. వాటి శరీరమును చల్లని నీటితో రోజూ శుభ్రంగా కడిగి, వాటి నివాస స్థలాలలో కూడా శుచి, శుభ్రంగా వుంచాలి.

ఈ ఋతువులో పశువులకు ఎండదెబ్బ, వడదెబ్బ తగిలి పనిచేయలేకపోతాయి, అలాంటి సమయమున వాటి శిరస్సు మీద, శరీరం మీద చల్లని నీటిని పోసి వాటి శరీరం మీద వున్న పశువులను రేపివేసి చల్లని ప్రదేశంలో పడుకుండబెట్టి, శేదు పడ్డగనుగాక, శేదు ఎండు అర్థరూ కాయల రసాన్ని గాని త్రాగించాలి.

కృష్ణాజిల్లా, గుంటూరు జిల్లా, ఉభయ గోదావరుల లోను, తెలంగాణా ప్రాంతంలోను పశువులకు గాలికుంటు రోకుతున్నవి. వివరాలోపాయాలు తెల్పమని చాలామంది రైతు సోదరులు కోరారు.

మంచి పశువులకు వ్యాధి సోకకుండా "వ్యర్థాస్వ" అనే మందును పావు పౌను తినిపించండి. మందు ఒక్కసారి పెడితే చాలు. ముక్కులకు రోజూ ఉదయాన, సాయంకాలం వేపనూనెను రాచి సాంబ్రాణి పొగను వేయాలి. ఈ మందు వ్యాధి సోకిన వాటికి కూడా పెడితే వ్యాధి తీవ్రతను తగ్గించుతుంది.

ఎండలో అతిగా పనిచేయడంవల్ల కొన్ని పశువులు రక్తమును మూత్రంవెంట పోస్తాయి. దీన్ని మనం రక్త మూత్రం అని పిలుస్తాము. "హానీటాలు" అనే మందును నాలుగు పొన్నులు తినిపించాలి. లేకపోతే ఒకతులం పటిక పొడి, ఒకతులం మంచిగంధం, శేదు తల్లనీటిలో కలిపి రోజూ త్రాగించాలి.

పశువులు కలవాడు తిరికపేలలో పశు సంబంధమైన గ్రంథాలు దదువుతూ, పశువులకు త్రాగుపేయడం, తనిపి వరకడం మొదలైన పనులు చేస్తుండాలి

గాలికుంటు నోటికితగిలిన వాటినోటిని పటికలోషనుతో కడిగి నోటికి వెన్నపూసను రోజూరాస్తూ, తొన్నఅన్నంలో నువ్వులనూనెకలిపి తినిపించాలి. కాళ్ళకు గాలికగిలి వుంటు పడితే లోషనులో వుంచ్చను కడిగి నీలిమందు, వెన్నపూస కలిపివుంచ్చకూరాయాలి. పుచుగులుపడితే పసుపొడినిఅద్దాలి.

రాయలసీమ ప్రాంతంలో "వాయువుడు" అనే రోగ నిరోధానికి రోజూ పశువులు తినేదాణాలో ఒక పొన్ను "వాతాంతకం పొడిని" కలిపిపెట్టండి.

— డాక్టర్ యేజెళ్ళ రామకృష్ణయ్య

పరిపంట విస్తరణ

ఉత్తరప్రదేశ్‌లోని బరారా గ్రామ రైతులు రాబీలో గోధుమ పండిస్తారు, కాని, ఖరీఫ్‌లో ఏమీపండించరు. కారణం?

ఖరీఫ్‌లో ఈ గ్రామంలోని పొలాలన్నీ నీటి ముంపుకు లోనవుతాయి. అందుకనే అక్కడ ఏమీ పండించలేకపోయేవారు. కాని, అగ్రా (ఉత్తరప్రదేశ్)కు 16 కిలోమీటర్ల దూరంలో వున్న ఈ గ్రామానికి బిచ్‌పురీలోని వ్యవసాయ కళాశాలకు, గ్రామ సేవక్ కేంద్రానికి చెందిన విస్తరణాధికారులు వచ్చారు. ఈ ప్రాంతాన్ని సర్వేచేసి, ఖరీఫ్‌లో వరిని పైరు వేయమని సలహాఇచ్చారు. ఖరీఫ్‌లో అంతకు ముందెప్పుడు ఏమీ పండించని ఎడుగని బరారా రైతులు మొదట సందేహించారు.

అయితే ఆ రైతులలో ఒకడయిన కాకూర్ దివాన్ సింగ్ అందరికంటె ముందుగా వరి పండించి ఆ ప్రాంతంలో వరి పండించడానికి నీంపుకుందిని రుజువుపరిచాడు. కాని అతడు కూడా మొదట కొద్ద తటపటాయించాడు. అతడి పెద్దకొడుకు పురుషోత్తం ఎప్పుడూ కొత్తవాటివైపు మొగ్గుతుంటాడు. పై పెచ్చు పురుషోత్తం వ్యవసాయ శాస్త్రంలో పట్టా పుచ్చుకున్నవాడు కూడాను. కనుక ప్రగతిశీలుడయిన పురుషోత్తం విస్తరణాధికారుల సలహాను పాటించ విశ్వసించాడు. అన తండ్రిని ఒప్పించాడు. నిస్తరణాధికారులు కావలసిన సాయాన్ని అందిస్తామన్నారు.

ఈ విధంగా పురుషోత్తం రెండేళ్ళ క్రితం తైచుంగ్ నేటివ్–1 పైరుచేసి ఎకరాకు 40 మణుగుల దొన్నవ ధాన్యం సంపాదించాడు.

క్రిందటి సంవత్సరం ఏప్రిల్‌లో గోధుమ కోతలయాక కాకూర్ పొలానికి నీరిచ్చి దున్ని జీలుగను విత్తాడు. 50 దినాల తర్వాత జీలుగ మొక్కలను పొలంలో కి దున్నాడు. దున్నకలలో 100 కిలోల అమోనియమ్ ఫాస్ఫేట్, 20కిలోల యూరియా, 32కిలోల మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ వేశాడు.

జూలై రెండవ వారంలో వరుసలలో నాటు నాటాడు. వరుసకి వరుసకి మధ్య 20 సెంటీమీటర్ల దూరం, మొక్కకు మొక్కకు మధ్య 10 సెంటీమీటర్ల దూరం వుండాయి. పొలంలో 5 సెంటీమీటర్ల లోతుగా నీరు పెట్టాడు.

నాటుపోసిన 20 రోజుల తర్వాత కలుపుమొక్కలు తీయించాడు. 30 రోజుల తర్వాత 100 కిలోగ్రాముల యూరియావేసి పైపాటు చేశాడు.

సస్యరక్షణ నిమిత్తం 300 గ్రాముల క్యూమాన్, 700 మిలీలీటర్ల ఎండ్రిన్ (20. ఈ. సీ.), 3 గ్రాముల స్ట్రెప్టోసైక్లిన్‌లను కలిపి చల్లాడు. నాటుపోసిన 65 రోజుల తర్వాత మొదటిసారిగా ఈ మిశ్రమం చల్లాడు. మరో 20 రోజుల తర్వాత రెండవసారి చల్లాడు.

అక్టోబర్ మూడవ వారంలో పంటకోయగా ఎకరాకు 110 మణుగుల దిగుబడి వచ్చింది.

కాకూర్ దివాన్‌సింగ్‌తోపాటు ఆ గ్రామంలోను, చుట్టుప్రక్కల వున్న ఇతర రైతులు కూడా ఐ.ఆర్. 8 వరి పండించి మంచి దిగుబడులు సాధించారు. ఈ పరిణామాలను చూచిన దివాన్‌సింగ్ ఆత్మవిశ్వాసం దృఢపడింది. వచ్చే కొద్ది సంవత్సరాలలో తన గ్రామ రైతులు, వరి పండించే ప్రాంతాల రైతులతో సమానంగా వరి పండించగలరనే విశ్వాసాన్ని అతడు వెలిబుచ్చాడు.

దివాన్‌సింగ్ పురుషోత్తం కాకుండా ఇంకానలుగురు కుమార

తూర్పు పాకిస్తాన్‌లో ప్రత్యేకంగ సైనిక న్యాయస్థానాలు ఏర్పాటు

సంఘ విద్రోహచర్యలకు కఠిన శిక్షలు విధించనున్నట్టు సైనిక ప్రభుత్వం ప్రకటన

కరాచీ, ఏప్రిల్ 6—

సరుకుల బ్లాక్ మార్కెటింగ్, అక్రమ లాభార్జన, దొంగరవాణా, విదేశీ మారక ద్రవ్యం కలిగివుండడంవంటి సంఘ విద్రోహ చర్యలకు కఠిన శిక్షలను అమలు చేయడం జరగగలదని జనరల్ యాహ్యాఖాన్ అధిపత్యంలో వున్న సైనిక ప్రభుత్వం ప్రకటించింది.

అక్రమంగా విదేశీమారక ద్రవ్యంకలిగి వున్న ఏక్షంలో, వారందరిపై కఠిన చర్యలు గైకొనడానికి మార్షల్‌లా వి శిష్ట నిబంధనను సవరించడం జరిగిది దేశంలోకాని, విదేశాలలోకాని స్థిరాస్తి, చరాస్తులు, కలవారు తమ ఆస్తుల వివరాలను సమీప పోలీసు స్టేషన్‌లో వెంటనే తెలియజేయాలని కూడా సైనిక ప్రభుత్వం ఆదేశించింది.

ఈ నిబంధన ప్రకారం నేరస్తులను గురించి సమాచారం అందించే వారికి, నేరస్తులనుంచి వసూలు చేసే జరిమానాలో పగం భాగాన్ని బహుమతిగా అందజేయడం జరుగుతుంది. అయితే తప్పుడు సమాచారం అందచేసిన ఏక్షంలో అందుకు వారిని శిక్షించడం జరగగలదని కూడా సైనిక ప్రభుత్వం ప్రకటించింది.

పోలీసు స్టేషన్‌ల అధికారులు, ప్రజలు తెలియజేసే సమాచారాన్ని తమతమ డైరీలలో నమోదు చేయాలని లేదాక్షంలో వారికి సంవత్సరం కఠినశిక్ష. అయితే వేం రూపాయల జరిమానా విధించడం జరగగలదని కూడా సైనిక ప్రభుత్వం ప్రకటించింది.

అంతేకాకుండా ప్రభుత్వ కేంద్ర కార్యాలయాన్ని (సివిల్సెక్రటేరియట్) సైనిక కేంద్ర కార్యాలయానికి మారుస్తున్నట్టు కూడా ప్రకటించారు.

జనరల్ యాహ్యాఖాన్ వచ్చే గురువారంనాడు ప్రసంగించడానికి ఢాకాకోసం బయలుదేరుతారు.

తూర్పు పాకిస్తాన్‌లో సైనిక న్యాయస్థానాల ఏర్పాటు

పై తీర్పు కారణం ఉల్లంఘించిన నేరులను విచారించడానికి తూర్పు పాకిస్తాన్‌లో ప్రత్యేక సైనిక న్యాయస్థానాలను తూర్పు పాకిస్తాన్ మార్షల్‌లా అధికారి ఏర్పాటు చేశారు.

[illegible] ఢాకా, [illegible]నగ్, జెస్సోర్, రంగపూర్, దినాజ్‌పూర్, కామిల్లా, నౌఖాలి, పర్బత్‌లలో ఏర్పాటు చేశారు.

ఈ కోర్టులలో ఒక సివిలియన్ సైనికాధికారి ఒక్కక్కరు మేజిస్ట్రేట్. మరొక సైనికాధికారి ఉండగలరు. ఈ కోర్టులు విచారణ చేసిన తమ నివేదికను మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్ సమర్పిస్తారు. మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్ ఆమోదము ద ఏదిన తరువాత తమ తీర్పును వారు అమలు జరిపిస్తారు.

దక్షిణ వియత్నాంలో చెట్టుకు హెలికాప్టర్ డీకొని 23 మంది మృతి

48 మందికి గాయాలు

సైగాన్, ఏప్రిల్ 6— దక్షిణ వియత్నాం సమీపంలోని ఒక అడవిలో వున్న ప్రాంతానికి సమీపంగా మైలు దూరంలో 11 "న్యూట్ హాక్" కరర వద్ద జ్యాయిష్ సెటిల్‌మెంట్‌పై జరిగిన కాల్పుల నుంచి 16 వార్డు మోర్టార్ కాల్పులు జరిగినట్టు సైనిక అధికార ప్రతినిధి ఇక్కడ వివరించారు.

ఇజ్రాయెల్ దళాలు తిరిగి కాల్పులు జరిపాయని, ఇజ్రాయెల్ పక్షాన ఎవరూ మరణించలేదని ఆయన చెప్పారు.

రష్యాచే రెండు కొత్త కాస్మాస్ ఉపగ్రహాల ప్రయోగం

మాస్కో, ఏప్రిల్ 6— సోవియట్ యూనియన్ మొన్న రెండు మానవరహిత మైన భూఉపగ్రహాలను ప్రయోగించింది. వాటిలో ఒకటి కాస్మాస్—276. రెండవది కాస్మాస్—277.

కాస్మాస్—276 ఉపగ్రహం 410కిలోమీటర్లనుంచి 2148కి మీటర్లలోపు ఎత్తున వుండి 90.4 నిమిషాలకు ఒక పూర్తి భ్రమణం చేస్తున్నది. రెండవ ఉపగ్రహం 4948కిలోమీటర్ల నుంచి 2818కిలోమీటర్లలోపు ఎత్తున వుండి 92 నిమిషాలకు ఒకసారి భూమిచుట్టూ పరిభ్రమిస్తున్నది.

అరబ్ రిపబ్లిక్‌పై ఇజ్రాయెల్ ఆరోపణ

సూయజ్‌వద్ద ముందుగా కాల్పులు జరిపినట్టు ప్రకటన

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 6— సూయెజ్ కాల్వవద్ద మొన్న రెండు గంటలపాటు జరిగిన కలహాలు కాల్పులకు సమైక్య అరబ్ రిపబ్లిక్ దే పూర్తి బాధ్యతని ఇజ్రాయెల్ నిన్న భద్రతా సంఘానికి వ్రాసిన లేఖలో ఆరోపించింది.

తూర్పు దళాలు మొదటగా స్థానిక కాలమానం ప్రకారం ఉదయం పది గంటలకు ఇజ్రాయెలీ సేనలపై కాల్పులు జరిపాయని, తరువాత కొద్దిసేపటికి ఇజ్రాయెలీ సేనలు ఎదురు కాల్పులు జరిపాయని ఆ లేఖలో ఇజ్రాయెల్ వివరించింది.

తూర్పు సేనలు తమ కాల్పులను కొనసాగిస్తున్నప్పటికీ, సమితి పరిశీలకుల బృందం అదేరోజు మేరకు కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించినట్టు ఆ లేఖలో ఆరోపించడం జరిగింది.

ఇజ్రాయెల్, జోర్డాన్ దళాల కాల్పులు

టెల్‌అవీవ్, ఏప్రిల్ 6— తెల్లవారుజామున దక్షిణంగా కాల్పుల విరమణ అమలులో వున్న ప్రాంతానికి పశ్చిమంగా మైలు దూరంలో 11 "న్యూట్ హాక్" కరర వద్ద జ్యాయిష్ సెటిల్‌మెంట్‌పై జోర్డాన్ భూభాగం నుంచి 16 వార్డు మోర్టార్ కాల్పులు జరిగినట్టు సైనిక అధికార ప్రతినిధి ఇక్కడ వివరించారు.

ఇజ్రాయెల్ దళాలు తిరిగి కాల్పులు జరిపాయని, ఇజ్రాయెల్ పక్షాన ఎవరూ మరణించలేదని ఆయన చెప్పారు.

అమెరికన్ మెరైన్స్‌పై హానోయ్ సైనికుల దాడి

ఇది ఇలా వుండగా మొన్న తెల్లవారుజామున అమెరికన్ మెరైన్స్‌పై 150 మంది ఉత్తర వియత్నాం సైనికులు దాడి చేశారు. ఈ పోరాటం దాదాపు గంటసేపు జరిగింది.

దక్షిణ వియత్నాంపై గెరిల్లాల ఆరోపణ

వియత్నాంగ్ గెరిల్లాలో వందలాదు కలవన్న ఆరోపణపై 400 మంది దక్షిణ వియత్నాం పౌరులను దక్షిణ వియత్నాం, దాని మిత్రరాజ్యాల సేనలు సముద్రంలో ముంచి, వారు పడవప్రమాదంలో మరణించినట్టు చెబుతున్నారని వియత్నాంగ్ గెరిల్లాలు ఆరోపించారు.

సాయంత్రం వేళ తమ కాల్పులను కొనసాగిస్తున్నప్పటికీ, సమితి పరిశీలకుల బృందం ఆదేశం మేరకు కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించినట్టు ఆ లేఖలో ఆరోపించడం జరిగింది.

బాధపడుతున్న వంతత్సరాలలో విద్యావంతులైన యువకులకు ఉద్యోగావకాశాలను కల్పించడంలో ప్రణాళికా కర్తలు, ప్రభుత్వం విఫలమైన పక్షంలో మహోపద్రవం ఏర్పడగలదని ప్రఖ్యాత పారిశ్రామిక వేత్త శ్రీ నావల్ హెచ్. టాటా హెచ్చరించినట్టు ఇండోర్ వార్త.

బర్మా భారతీయ కాంగ్రెసు వారు రంగూన్‌లో తనకు సన్మానం చేసినప్పుడు సమాధానమిస్తున్న ప్రధాని ఇందిరాగాంధి

కచ్ సరిహద్దు గుర్తింపు కార్యక్రమం

జూన్ నాటికి పూర్తికాగలదని ఉథాంట్‌కు ట్రిబ్యునల్ ఛైర్మన్ శ్రీ లార్జర్ గ్రెన్ వెల్లడి

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 6—

ఇండియా, పాకిస్తాన్‌లు రాణ్ ఆఫ్ కచ్‌లో తమ సరిహద్దుల గుర్తింపు కార్యక్రమాన్ని ట్రిబ్యునల్ నిర్ణయించిన విధంగా జూన్ నాటికి పూర్తిచేసుకొనగలవని ట్రిబ్యునల్ ఛైర్మన్ స్వీడన్‌కు చెందిన శ్రీ గన్నార్ లార్జర్ గ్రెన్ నిన్న సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు తెలియజేశారు.

ఇండియా పాకిస్తాన్‌ల అంగీకారం మేరకు ఈ ట్రిబ్యునల్ ఏర్పడింది. ట్రిబ్యునల్ ఛైర్మన్‌ను సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నామినేట్ చేశారు.

ట్రిబ్యునల్ అవార్డు ప్రతులను, వాటిగుర్తులు ప్రతులలో ఒక దానిని శ్రీ లార్జర్ గ్రెన్ నిన్న ఉథాంట్‌కు అందచేశారు.

ఆ అవార్డు ప్రతులను ఉభయ పక్షంవారికి 1969 మార్చి 31 వ తేదీన స్టాక్ హోమ్‌లో అందజేయడం జరిగింది.

ఇండియా, పాకిస్తాన్‌లు తమ సరిహద్దు గుర్తింపు కార్యక్రమం పూర్తిగావడానికి మరో నెల వారీ వివేదికలను ట్రిబ్యునల్‌కు పంపవలసి వుంటుందని ఆయన చెప్పారు.

అట్టి వివేదికలకు క్రమబద్ధంగా ఉభయ పక్షంవారు ట్రిబ్యునల్‌కు పంపుతున్నారని, సరిహద్దు గుర్తింపు స్థావు ఈ ఆరు రాష్ట్రాల కాలంకల్లా పూర్తి కాగలదని ఆయన చెప్పారు. తరువాత ట్రిబ్యునల్‌ను రద్దు చేయడం జరుగుతుంది.

ఇండియా-పాకిస్తాన్ ప్రతినిధుల చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6— కచ్-సింధ్ సరిహద్దు గుర్తింపు విషయమై వచ్చిన విభేదాల గురించి ఇండియా పాకిస్తాన్ ప్రతినిధుల మధ్య చర్చలు నిన్న కూడా ఇక్కడ కొనసాగాయి.

కచ్-సింధ్ సరిహద్దు గుర్తింపు సమస్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6— కచ్-సింధ్ సరిహద్దు గుర్తింపును గురించిన విభేదాలను తర్చించేనిమిత్తం ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమైనారు.

సరిహద్దు గుర్తింపును జరుగుతున్న క్రమాన్ని ఉభయ ప్రతినిధివర్గాలు సమీక్షించినట్టు తెలుస్తున్నది.

స్నేహపూరిత వాతావరణంలో సాగిన ఈ చర్చలు ఇంకా కొనసాగగలవని తెలుస్తున్నది.

భారతీయ ప్రతినిధివర్గానికి విదేశీ వ్యవహారాలశాఖ సంయుక్త కార్యదర్శి దాక్టర కృష్ణారావు నాయకత్వం వహించారు.

సరిహద్దు గుర్తింపు కార్యక్రమం కచ్ తీర్పు మేరకు 98 శాతం పూర్తి అయినట్టు తెలుస్తున్నది.

ఉభయ దేశాల సర్వే అధికారులు నిన్న సాయంత్రం తిరిగి సమావేశమయారు.

శ్రీ మురార్జీ సింగపూర్ ప్రయాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6— ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేటితెల్లవారుజామున బొంబాయి మీదుగా సింగపూర్ వెళ్ళారు. ఆయన సింగపూర్‌లో రెండురోజులు అధికార పర్యటన జరుపుతారు.

తరువాత 10 నుంచి 12 వ తేదీవరకు పిడ్నీలో జరిగే ఆసియన్ అభివృద్ధి బ్యాంకు రెండవ వార్షిక సమావేశంలో పాల్గొనే భారతీయ ప్రతినిధివర్గానికి శ్రీ దేశాయ్ నాయకత్వం వహిస్తారు.

రాష్ట్రంలో టామిళీనును రద్దుచేయాలని కోరుతూ పెజెంట్స్ వర్కర్స్ పార్టీ నడ్యాడు ప్రదర్శించిన అనధికార తీర్మానాన్ని మహారాష్ట్ర శాసనసభ వాయిదా తేదీన 30—18 ఓట్లతో తిరస్కరించింది.

నౌకా నిర్మాణరంగంలో ఇండియా-ఇరాన్‌ల సహకారం

పరిశీలన నిమిత్తం శ్రీమహీదా ఇరాన్‌లో పర్యటించగలరట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6— నౌకా నిర్మాణ రంగంలో ఇండియా ఇరాన్‌ల మధ్య సహకారానికిగల అవకాశాలను పరిశీలించే నిమిత్తం జాతీయ నౌకామంత్రి చెయిర్మన్ శ్రీ నరేంద్రసింగ్ మహీదా వచ్చే నెలలో ఇరాన్ పర్యటించనున్నారు.

ఇరాన్ షా తనను ఆహ్వానించారని, తాను మే నెల చివరలో వస్తాను, సందర్శించగలనని శ్రీ మహీదా మంగళవారం 30వ సమావేశంలో చెప్పారు. నౌకా నిర్మాణ పరిశ్రమలో ఇండియా గతంలో అపూర్వ విజయాలు సాధించినప్పటికీ తనఅవసరాలను తీర్చుకొనే నిమిత్తం పరిశ్రమను ఇంకావృద్ధిపరచవలసి వున్నదని శ్రీ మహీదా చెప్పారు.

శిఖావద్ద నౌకా నిర్మాణ కేంద్రం

గుజరాత్‌లోని శిఖావద్ద (అలియాస్ పెట్టర్)లో నిర్మించతలపెట్టిన నౌకా నిర్మాణ కేంద్రం గురించిన ప్రతిపాదనను జాతీయ నౌకా నిర్మాణ మండలి రద్దుచేసి నౌకాయాన మంత్రిత్వశాఖలోని నౌకానిర్మాణ మరమ్మతుల సహాయ కమిటీకి నివేదించనుంది.

దిగ్విజయ సిమెంట్ కంపెనీ అనేసంస్థ ఈ కేంద్రాన్ని నిర్మించాలని సంకల్పించింది. 44 లక్షల విదేశీ మారకద్రవ్యం కూడా దీనికి వినియోగిస్తారు.

చెకోస్లావాకియాలో శాంతి పునరుద్ధరణకు తీవ్ర చర్యలు

డూబ్‌చెక్ హెచ్చరిక

ప్రాగ్, ఏప్రిల్ 6— చెకోస్లావాకియాలో మామూలు పరిస్థితి నెలకొల్పడానికి అత్యంత తీవ్రమైన చర్యలను గైకొనగలమని కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి అలెగ్జాండర్ డూబ్‌చెక్ మొన్న హెచ్చరించారు.

గత శుక్రవారంనాడు జరిగిన సోవియెట్ వ్యతిరేక ప్రదర్శనలకు చెక్ ప్రజలు ఎక్కువ మొత్తం చెల్లించవలసి వుంటుందని ఆయన స్పష్టంచేశారు.

డూబ్‌చెక్ రేడియోలో ప్రసంగిస్తూ ఇటీవల జరిగిన పరిణామాలను పరిశీలిస్తే సోవియెట్ వ్యతిరేక, సోవియెట్ వ్యతిరేక శక్తులు ఇంకా దేశంలో వున్నట్టు స్పష్టమౌతున్నదని అన్నారు.

సోవియెట్ సేనలు చెకోస్లావాకియాలో ప్రవేశించినప్పటి పరిస్థితి పునరుద్ధరించబడుతున్నట్టు కానవస్తున్నదని అన్నారు.

అప్పటి పరిస్థితి పునరావృతం కాకుండా తగుచర్యలు గైకొనాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సోవియెట్ యూనియన్ వైఖరి

మాస్కో, ఏప్రిల్ 6— చెకోస్లావాకియా వ్యవహారాలలో సోవియెట్ యూనియన్ ప్రత్యక్షంగా ఎటి జోక్యం చేసుకొనదని, పరిస్థితిని చెకోస్లావాకియా అదుపులోకి తీసుకొని రాజధాలని పక్షంలో "తగు విధంగా" వ్యవహరించగలదని సోవియెట్ వర్గాలవారు చెప్పారు.

చెక్ కమ్యూనిస్టుపార్టీ పత్రికా సంపాదకుల తొలగింపు

ప్రాగ్, ఏప్రిల్ 6— చెక్ కమ్యూనిస్టు పార్టీ వార్తాపత్రిక రూడ్ ప్రావో సంపాదకులలో అత్యుదయ వాదులుగా చెప్పబడుతున్న ఇద్దరిని తొలగించి వారి స్థానాలలో సోవియెట్ విధానాలను బలపరిచే ముగ్గురిని నియమించినట్టు అభిజ్ఞ వర్గాలవారు మొన్న చెప్పారు.

వారి తొలగింపుపట్ల, కొత్తవారి నియామకంపట్ల అధికారిక సంపాదక సిబ్బంది శివ విరసన తెలియచేశారు.

మాస్కో అదేశాలకు అనుగుణంగా ఈ చర్య గైకొన్నట్టు భావిస్తున్నారు.

వార్తాపత్రికల కార్యాలయాలపై తిరిగి సెన్సార్ విధించడం, పోలీసు బలాన్ని పటిష్టం చేయడం రష్యా నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా జరిగినట్టేనని భావిస్తున్నారు.

మొన్న ఇక్కడకు వచ్చిన సోవియెట్ రక్షణమంత్రి గ్రెచ్కో, విదేశాంగశాఖ ఉపమంత్రి లాడిమోర్ సెమ్యోనోవ్ నిన్న స్లోవాక్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం ప్రథమ కార్యదర్శి గుసావ్ హుసాక్‌ను కలుసుకొన్నట్టు ప్రాగ్ రేడియో తెలియచేసింది.

చైనాలో కొత్త కమ్యూనిస్టు పార్టీ అవతరణ

పార్టీ తొమ్మిదవ మహాసభ దానికి నాంది పలికినట్టు మాస్కో రేడియో వ్యాఖ్య

మార్క్సిస్టు - లెనినిస్టు పార్టీకి, పీకింగ్ పార్టీ పూర్తిగా విభిన్నంగా వున్నట్టు ప్రకటన

హాంకాంగ్, ఏప్రిల్ 6—

చైనాలో చైనీస్ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పూర్తిగా విభిన్నమైన కొత్త పార్టీ అవతరించనున్నట్టు మాస్కో రేడియో నిన్న ప్రకటించింది.

చైనా తొమ్మిదవ కమ్యూనిస్టు పార్టీ మహాసభను గురించి మాస్కో రేడియో తీవ్రంగా విమర్శించింది.

ప్రస్తుత తొమ్మిదవ పార్టీ మహాసభ, ఒక కొత్త పార్టీ అవతరణకు నాంది సమావేశమని, మార్క్సిస్టు, లెనినిస్టుపార్టీకి ఈ కొత్త పార్టీ పూర్తిగా విభిన్నమైనదని మాస్కో రేడియో స్పష్టంచేసింది.

చైనీస్ కమ్యూనిస్టు పార్టీ స్వరూపాన్ని పూర్తిగా మార్చివేయాలని పార్టీ నిబంధనావళి కొత్త ముసాయిదాలో మావో సూచించారని, తన విరుద్ధ ప్రభుత్వానికి రాజకీయ పరిపాలనా పరిధి తయారుచేయాలని మావో ఆశిస్తున్నారని కూడా మాస్కో రేడియో చైనా భాషలో చేసిన ప్రసారంలో ఆరోపించింది.

మావో రూపొందించిన పార్టీ కొత్త నిబంధనావళి, మార్క్సిస్టు, లెనినిస్టు విధానాలకు పూర్తిగా విరుద్ధమని, డెమొక్రాటిక్ సెంట్రలిజం స్థానే మావో దివాళాకోరుతనం విధానాలను ప్రవేశపెట్టడం జరిగిందనికూడా మాస్కో రేడియో ఆరోపించింది.

చైనీస్ పార్టీకి జీవితకాల చైర్మన్‌గా మావోపేటుంగ్ ప్రకటించుకొన్నారని కూడా మాస్కో రేడియో వివరించింది.

ఈ కొత్త నిబంధనావళి పార్టీ విధాన నిర్ణయ నిబంధనలను కూడా తిరిగి నిర్వచిస్తున్నదని, పార్టీ సిద్ధాంతాలను పార్టీకాంగ్రెసు కాకుండా మావోపేటుంగ్ మాత్రమే తన ఇష్టం ప్రకారం నిర్ణయించనున్నారని మాస్కో రేడియో ప్రకటించింది.

నేపాల్‌తో దౌత్య సంబంధాలకు కయిరో నిర్ణయం

కయిరో, ఏప్రిల్ 6— సమైక్య అరబ్ రిపబ్లిక్ నేపాల్‌తో ప్రత్యక్షంగా దౌత్య సంబంధాలు నెలకొల్పుకొనాలని నిర్ణయించినట్టు విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ నిన్న ప్రకటించింది.

డా. మెహిదాన్కర్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ గవర్నర్‌లో కూడా కొత్తగా దౌత్య కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

కృత్రిమమైన ఔషధాలపట్ల అప్రమత్తులై వుండండి!

ఔషధాల తయారీ అధికారులు ఇటీవల జరిపిన దర్యాప్తు వలితంగా, ఈ వర్షకంలో కొన్ని సంస్థ విద్రోహ శక్తులు కృత్రిమమైన సెరిడిన్ హైడ్రోక్లోరైడ్ అంపౌల్స్‌ను అమ్ముతున్నట్టు తెలియవచ్చింది. వీటిపైన గల లేబిల్స్, కాస్ట్రాంలోను, వెలువల ఉత్పత్తిచేయడానికి రైల్వే పొందిన ప్రముఖ మందులతయారీ సంస్థలకు చెందినవాటివి పోలివున్నవి.

ఇటి దుష్కృత్యాన్ని బయల్పరచే నిమిత్తం జేస్తున్న కృషిని మరింత తీవ్రతర మొనర్చుచున్నారు. ఈ లోగా, ప్రజలు కూడా, విక్రయదారుడు న్యాయబద్ధంగా ఇవ్వవలసిన సగదు రసీదును, మందులు, తయారీదారుని పేరు, బ్యాచ్ నెంబర్‌లతోపాటు గైకొనకుండా అట్టి మందులను కొనుగోలు చేయవద్దని హెచ్చరించడమైనది.

విక్రయదారుడు ఎప్పుడైనా సగదు రసీదును ఇవ్వ నిరాకరించిన పక్షంలో, ఈ విషయాన్ని సమగ్రంగా దర్యాప్తు జరిపే నిమిత్తం, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారుల దృష్టికి ప్రజలు తేవలసినదిగా అర్థరించడమైనది.

ఐ. భూషణరావు,
డ్రగ్స్ కంట్రోలర్ మరియు వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరెక్టర్,
హైదరాబాద్.

మా సాంకేతిక మార్గదర్శకత్వము, ఆర్థిక సహాయము వ్వేదుగా పొందండి. పారిశ్రామిక రంగంలో దిగుమతులకు మారుగా వస్తువులను రూపొందించటం ద్వారా భారతదేశము స్వయం శక్తిని సాధించటానికి, కాలాన్ని ఓదించండి.

ఇనావెన్షన్స్ ప్రమోషన్ బోర్డు
39, రింగ్ రోడ్డు (మూర్‌మండ్ హాస్పిటల్ కార్నర్), న్యూ ఢిల్లీ-14.

తన్నగతించి దాలాకాలమయింది. రేపు అప్పుడే మందు కొచ్చింది. ఈ విధంగా కాలాన్ని విజ్ఞాన శాస్త్రము కూర్చివేసింది. ఆలస్యం కాకుండా మనమూ కాలంతో పాటు పరుగుకీయాలి.

వ్రజ్ఞానియుక్తమైన శాస్త్రజ్ఞులకు, సాంకేతిక నిపుణులకు ఇంజనీర్లకు, హస్తకౌశలజాదులకు వారి విశేషమైన అలోచనలను అవరణలో పెట్టి కొనుము పై విజయము సాధించటానికి మేము సహాయం చేస్తాము.

విజ్ఞాన శాస్త్రము పై
కాంతి పుంజము



Davp 68/554

సైరబ్బర్

ట్రక్‌లకు కారులకు పోతపోసిన రబ్బరు విడిభాగాలు

- సైరబ్బర్ కిట్‌లు ఫియట్ 1100 హిందుస్తాన్ అంబాసడర్ ల్యాండ్ మాస్టర్‌లకు
- సైరబ్బర్ కిట్‌లు ఫ్రంట్ సస్పెన్షన్‌కు
- సైరబ్బర్ విడిభాగాలు పార్గో, అశోక్ లేల్యాండ్ కామెట్ ట్రక్‌లు, ఫిమక్ కారులకు



సైరబ్బర్ పోతపోసిన విడిభాగాలు ఎంతో విశిష్టమైనవి. ప్రఖ్యాతమైన ఆటోమోబైల్స్ తయారీదారులచే అనర్హైన ఒరిజినల్ సరంజామాగా ఇవి ఉపయోగింపబడుతున్నాయి.

అధికంగా రాపిడిని తట్టుకోడానికి చాలామటుకు సైరబ్బర్ విడిభాగాలు దిగుమతి చావింపబడిన పింగటిక్ రబ్బర్‌తో నిర్దయాలకు అనుగుణ్యంగా తయారవుతాయి. అన్ని సైరబ్బర్ విడిభాగాలు తీవ్రంగా పరీక్ష చేయబడి తయారీదారుల నిర్ధారిత నియమాలను అనుసరించి వుంటాయి.



నిస్సందేహంగా నమ్మండి-టి.వి.యస్

మీకు కావలసినవాటికి వీరిని సంప్రదించండి:

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

ఇండస్ట్రియల్ ఎస్టేట్, రబ్బర్ యూనిట్, మధురై-7.

TVS SIRUBBER

SI-1003

మహాకుమ్మడి అరెసులపట్ల పలువురి నిరసన

[1 వ పేజీ తరువాయి]

....ం. విచారకరమని ఆయన పేర్కొన్నారు.

అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని డాక్టర్ చెన్నారెడ్డి కోరారు.

కాంగ్రెసు శాసన సభ్యుల సమావేశం

ప్రత్యేక తెలంగాణను కోరుతున్న ప్రముఖ కాంగ్రెసు శాసన సభ్యులు నేడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఇంటివద్ద సమావేశమై ప్రభుత్వం, పోలీసులు అనుసరిస్తున్న దమననీతివల్ల ఉత్పన్నమైన ఎటి స్థితిని గురించి చర్చించారు.

శ్రీ కొండా లక్ష్మణ్ నిరాహార దీక్ష ప్రారంభించిన ఇది రెండవరోజు.

ప్రత్యేక తెలంగాణాసమస్యపై ఒక నిష్పాక్షిక అభిప్రాయానికి వచ్చిన కేంద్ర నాయకులు ఏప్రిల్ 10వ తేదీన తెలంగాణా నాయకులతో చర్చలు జరపడంసాధ్యంకాదని తెలంగాణా కాంగ్రెసు శాసనసభ్యులు అభిప్రాయపడినారు.

శ్రీ లక్ష్మణ్ ఇంటివద్ద జరిగిన ఈ సమావేశంలో ఏప్రిల్ 10వ తేదీ చర్చలకు ఆహ్వానించబడిన డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ జె. చొక్కారావు ప్రభృతులు కూడా పాల్గొన్నారు.

వీరు తిరిగి రేపు సమావేశమై ఢిల్లీ సమావేశంలో చర్చకు రానున్న అంశాలపై తుది నిర్ణయం గైకొంటారు.

తెలంగాణా కాంగ్రెసు వాదులు రేపు ఉదయం శ్రీ చొక్కారావు అధ్యక్షతన ఇక్కడ సమావేశమై రాష్ట్రంలో ఏర్పడిన స్థితిని గురించి చర్చిస్తారు.

ప్రత్యేక తెలంగాణాకు 30 మంది కాంగ్రెసు ఎం.ఎల్.ఏ.ల సమర్థన

ప్రత్యేక తెలంగాణా వాదాన్ని మొత్తం 88 మంది తెలంగాణా కాంగ్రెసు శాసన సభ్యులలో కనీసం 30 మంది బలపరుస్తున్నారు.

శ్రీ కొండా లక్ష్మణ్ వివరణ

పోలీసు అత్యాచారాలకు నిరసనగా నిన్న నిరాహార దీక్ష ప్రారంభించిన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ మాట్లాడుతూ, డాక్టర్ చెన్నారెడ్డి నెలరోజుల క్రితమే అభిప్రాయంలో తమకు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

తెలంగాణా సమస్యకు శాశ్వత పరిష్కారం

ప్రాంతీయ సంఘం మాజీ చైర్మన్ శ్రీ హయగ్రీవాచారి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 6— తెలంగాణా సమస్యకు శాశ్వత పరిష్కారం ఏదైనా కనుగొనాలని తెలంగాణా ప్రాంతీయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీ టి. హయగ్రీవాచారి కోరారు.

కల్లబొల్లి ఒప్పందాలవల్ల ఫలితం వుండబోదని ఆయన హెచ్చరించారు.

ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటుచేయడంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రదర్శిస్తున్న హర్షం వెలిబుచ్చుతూ సమావేశం వలపంథం కావాలంటే ప్రస్తుత ఆందోళనకారుల సమస్యలను గ్రహించాలని, తెలంగాణా ప్రజల భావాలను, అభిప్రాయాలను సక్రమంగా అర్థంచేసుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణా విషయంలో వదాలు చేస్తున్నవారికి తగిన ప్రాతినిధ్యం ఇవ్వనిస్తేనే ఢిల్లీ సమావేశంలో శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అణచివేత ధోరణులను ఆయన ఖండించారు. ముఖ్యంగా నేడుజరిగిన సామూహిక అరెస్టులను ఆయన గర్హించారు. సికింద్రాబాద్‌లో నాలుగవ తేదీనాడుజరిగిన పోలీసు కాల్పులు ముందు హెచ్చరిక లేకుండా జరిగినవి మాత్రమే కాక దారుణమైనవని కూడా ఆయన అన్నారు.

తెలంగాణా సమస్యపై మరింతగా చర్చన పట్టుటకు, ఇతరులు బహిరంగంగా అభిప్రాయాలను వ్యక్తపరచడంపట్ల ఆయన హర్షం వ్యక్తపరచారు.

సమస్యకు శాశ్వత పరిష్కారమార్గం అన్వేషించడంలో తొడ్పడాలని అయన తెలంగాణా ప్రజా ప్రతినిధులందరికీ విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా ప్రజా సమితి అధ్యక్ష పదవి

శ్రీ ఎస్. బి. గిరి స్వీకారం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 6— తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షుడు శ్రీ మదన్ మోహన్‌ను అరెస్టు చేసినందువల్ల ఆ పదవీ బాధ్యతలను శ్రీ ఎస్. బి. గిరి నేడు స్వీకరించారు.

శ్రీ మదన్ మోహన్, విద్యార్థి నాయకుడు శ్రీ మల్లికార్జున్‌ల అరెస్టులను ఆయన ఖండించారు.

శ్రీ గిరి తన ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"సికింద్రాబాద్‌లో జరిగిన పోలీసు కాల్పులుగాని, ప్రభుత్వ దమననీతి గాని ప్రత్యేక తెలంగాణా సాధనకోసం తెలంగాణా ప్రజలు, యువకులు కొనసాగిస్తున్న పోరాటాన్ని ఆటంకపరచజాలవని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు నేను స్పష్టంచేయదలచాను.

"తెలంగాణా సమస్య పరిష్కారానికి ఏప్రిల్ 10 వ తేదీన ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఏర్పాటుచేస్తున్న సమావేశం వల్ల ఎట్టి ప్రయోజనం వుండబోదు."

ప్రభుత్వం ఎటి కవ్వింపు చర్యలకు దిగినా పోరాటాన్ని శాంతియుతంగా కొనసాగించవలసిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

9 వ తేదీన తెలంగాణా ప్రజా సమితి సదస్సు

తెలంగాణా ప్రజా సమితి సదస్సు ఏప్రిల్ 9, 10 తేదీలలో సికింద్రాబాద్‌లో జరుగుతుందని శ్రీ గిరి ప్రకటించారు. తెలంగాణా పరిస్థితిని పరిశీలించడానికి ఇక్కడకు రానున్న పి. ఎస్. పి. పార్టి మెంటు సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్ కూడా ఈ సదస్సులో పాల్గొనగలరని ఆయన చెప్పారు.

శ్రీ నాథ్ కృష్ణ అధ్యక్షతన ఒక ఆహ్వాన సంఘం ఏర్పడినదని కూడా ఆయన తెలియజేశారు.

వరంగల్లు మున్సిపల్ ఛైర్మన్ కారుకు నిప్పు

హైదరాబాద్, ఏప్రిల్ 6— వరంగల్లు పట్టణంలో నేడు మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్‌కు చెందిన కారుకు వరంగల్లులో తెలంగాణా ఆందోళనకారులు నిప్పు పెట్టి నట్లు నేడక్కడ అధికార వర్గాలవారు చెప్పారు.

హైదరాబాద్‌లో పాలకేంద్రానికి నిప్పు

హైదరాబాద్‌లో ఎం.ఎల్.ఏ క్వార్టర్సు వద్ద ఒక పాం కేంద్రానికి ఆందోళనకారులు నిప్పుపెట్టడంతో అగ్నిమాపకదళం వాడు వికాలంలో వచ్చి, దాన్ని ఆర్పివేశారు.

వరంగల్లు తాలూకా వాస్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ జగన్నోహనరావు, వరంగల్లు తాలూకా వర్తక సంఘం అధ్యక్షుడు శ్రీ కమలాకరరావు గారలు అరెస్టు అయినవారిలో వున్నారు.

తెలంగాణా సహకార వాదుల సదస్సు

హైదరాబాద్, ఏప్రిల్ 6— తెలంగాణా సహకార వాదుల సదస్సు ఈ నెల 13 వ తేదీన ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ యూనియన్ హాలులో జరుగుతుంది.

శ్రీ ఆర్. వి. మధుసూదనరావు అధ్యక్షత వహిస్తారు. మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, కాసనపల్లి శ్రీ కె. అచ్యుతరెడ్డి మరి అనేక మంది తెలంగాణా ప్రాంతానికి చెందిన ప్రముఖ సహకార వాదులు పాల్గొంటారు.

ప్రభుత్వ వైఖరిపట్ల రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నిరసన

హైదరాబాద్, ఏప్రిల్ 6— తెలంగాణా సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని సత్వరం కనుగొనే విషయంపై రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడంపట్ల రాష్ట్ర మితవాద కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం తన తీవ్రమైన నిరసన తెలియజేసింది. శాంతి, భద్రతలను కేవలం పోలీసులతో మాత్రమే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నదని కూడా కమ్యూనిస్టు పార్టీ విమర్శించింది.

సుప్రీంకోర్టు తీర్పు వల్ల ఉత్పన్నమైన శూన్యాన్ని భర్తీ చేయడానికి ముఖ్యమైన నిర్ణయాలు గైకొనే విషయంలో ప్రభుత్వం తాత్సారం చేస్తున్నందుకు కూడా విమర్శించారు.

అరెస్టులపట్ల పలువురి ఖండన

తెలంగాణాలో మూకుమ్మడి అరెస్టులపట్ల సికింద్రాబాద్‌లో పోలీసు కాల్పులను కాంగ్రెసు శాసనసభ్యులు శ్రీ ఎం. రాగారెడ్డి, శ్రీ కేవరావు పేర్కూర్, శ్రీ జి. వైద్యనాథ్, గజ్వేల్ సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. రంగారెడ్డి ప్రభృతులు ఖండించారు.

ప్రత్యేక తెలంగాణాకోసం ఆందోళనను ఎట్టికట్టుపట్టాలైనా ఓర్చుకొని సాగించవలసిందిగా తమను అరెస్టు చేసినప్పుడు తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షుడు శ్రీ మదన్ మోహన్ ఒక ప్రకటన చేశారు.

శ్రీ శ్రీధరరెడ్డి ప్రకటన

మూకుమ్మడి అరెస్టులను విద్యార్థి నాయకుడు శ్రీ ధరరెడ్డి ఖండిస్తూ పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించడానికి బదులు "నియంత బ్రహ్మానందరెడ్డి" చేతిలో కీలుబొమ్మలవలే వ్యవహరిస్తున్నారని అయన విమర్శించారు.

కమ్యూనిస్టుపార్టీ సమైక్య ఆంధ్రప్రదేశ్ ముసుగులో ప్రజలను దోపిడ్య చర్యలకు రెచ్చగొడుతున్నదని కూడా ఆయన విమర్శించారు.

శ్రీ కొండా లక్ష్మణ్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు.

నిందలోనిగడ్డ రవీంద్ర సంఘం నేడు సమావేశంలో సికింద్రాబాద్ పోలీసు కాల్పులలో మరణించిన వారిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఒక తీర్మానంచేశారు.

"బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గం రాజీనామా చేయాలి"

శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం వెంటనే రాజీనామా చేయాలని పి. పి. సి. సభ్యుడు శ్రీ పి. రామశర్మన్నారం కోరారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి ఖండన

మూకుమ్మడి అరెస్టులను వంగారెడ్డి మాజీ శాసనసభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి నేడు ఖండించారు.

పంచాయతీరాజ్ ఉద్యోగుల తీర్మానం

ఆంధ్ర ఎడేక్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘానికి చెందిన లొమ్మిది తెలంగాణా జిల్లాల శాఖల అధ్యక్షులు మహబూబ్ నగరంలో శ్రీ ఎం. కృష్ణయ్య అధ్యక్షతన సమావేశమై తెలంగాణా ఎస్.జి.ఓ.ల ఉద్యమంలో చేరడానికి నిర్ణయించారు.

తెలంగాణా ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వై. రావు కూడా మూకుమ్మడి అరెస్టులను ఖండించారు.

"రాష్ట్ర మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలి"

ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటన చేస్తూ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం బర్తరఫ్ ఢిల్లీలో జరగనున్న ఉన్నత స్థాయి చర్చలకు ముందుగా జరగాలని కోరారు.

తెలుగు నాడు శాంతి సమితి

రాష్ట్ర సమైక్యాన్ని పరిరక్షించే నిమిత్తం శ్రీయుతులు పసల సూర్యచంద్రరావు, ఎం. కె. వి. రెడ్డి, వి. కృష్ణంరాజు, ఏ. గోవిందరెడ్డి, డి. ఎ. రావు, బోయి భీమన్న, ఆర్. వి. రామారావు, జి. చంద్రశేఖర్, శ్రీరాములుగారు సారస్వత సంఘంగా "తెలుగునాడు శాంతిసమితి" ఏర్పడింది.

సమైక్య ఆంధ్రప్రదేశ్‌ను ప్రజలు పరిరక్షించాలని నేషనల్ హాట్స్ యూనియన్ పాత హైదరాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి ఫులాల్ ఘోషాస్ ఒక ప్రకటనలోతెలిపారు.

అడుసుమిల్లి పాండురంగారావు ప్రకటన

తెలంగాణారక్షణను ప్రభుత్వంఅమలు జరపగలదని ముఖ్యమంత్రి ఇటీవల చేసిన ప్రకటనను నిర్వహించలేదని తెలంగాణా ప్రజలకు అడ్వొకేట్ శ్రీ అడుసుమిల్లి పాండురంగారావు నేడు స్పష్టపరిచారు. సుప్రీంకోర్టు తీర్పుదృష్ట్యా రక్షణలు అమలు సాధ్యంకాదని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిస్థితి నానాటికి దిగజారిపోవడం, ముఖ్యమంత్రి అసలు విషయాన్ని మరుగు పరచడానికి యత్నించడం మిక్కిలి దురదృష్టకరమని ఆయన వక్కాణించారు.

ముఖ్యమంత్రి ప్రకటనలవల్ల మోసపోవడంవల్ల కూడా ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారని ఆందోళన కారులపై ప్రభుత్వం ప్రదర్శిస్తున్న దమన వైఖరిని ఆయన ఖండించారు.

రాష్ట్రంలో ఉత్తర ప్రాంతాల ప్రజల మధ్య సామరస్య సాధనకు తక్షణ చర్యలు గైకొనాలని కూడా శ్రీ పాండురంగారావు కోరారు.

ఢిల్లీలో డాక్టర్ల సమ్మె కొనసాగింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6— రాజధానిలో ప్రభుత్వం నడుపుతున్న ఏడు ఆసుపత్రులలో 800 మంది పైగా జూనియర్ డాక్టర్ల కార్యాచరణ సంఘం నేడు ప్రకటించింది.

జరుపుతున్న సమ్మె నేడు నాల్గవరోజున కూడా కొనసాగింది.

తమ కోరికలను ఆమోదించేవరకు ఆందోళన కొనసాగించగలమని డాక్టర్ల కార్యాచరణ సంఘం నేడు ప్రకటించింది.

కేంద్రం - రాష్ట్రాల మధ్య సంబంధాల సమస్య

ప్రధాని, ఉపప్రధాని, కొందరు ముఖ్యమంత్రులతో ఏర్పాటైన కమిటీ చర్చించే అవకాశం

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6—

హైదరాబాద్‌లో 25 నుంచి జరగనున్న ఎ. ఐ. సి. సి. మహాసభలలో పార్టీ పునర్వ్యవస్థీకరణ గురించి, పార్టీ రాజకీయ, ఆర్థిక వ్యూహాలను గురించిన నివేదికలను వేర్వేరుగా పరిశీలించడానికి ఎ. ఐ. సి. సి. సభ్యులతో రెండు సంఘాలను ఏర్పాటుచేయాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడు నిర్ణయించింది.

ఎ. ఐ. సి. సి సభ్యులు సంఘం సూచించిన మార్పులను, సవరణ కమిటీ చర్చించగలదని, తరువాత దానిని సర్వసభ్య సమావేశంలో ఆమోదించడం జరగగలదని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ విలేకరులకు చెప్పారు.

ఎ. ఐ. సి. సి కి అజెండా తయారుచేసే నిమిత్తం 24 వ తేదీన తిరిగి సమావేశం కావాలని కమిటీ నిర్ణయించింది.

కేంద్రం— రాష్ట్రాల మధ్య సంబంధాల సమస్య

కొన్ని కాంగ్రెసేతర రాష్ట్రప్రభుత్వాలు చేసిన విజ్ఞప్తుల దృష్ట్యా కేంద్రం-రాష్ట్రాల మధ్య సంబంధాలను సంబంధించిన అన్ని అంశాలను గురించి కొందరు ముఖ్య ముఖ్యమంత్రులు ప్రధాని, ఉపప్రధానితో ఏర్పడినకమిటీ పరిశీలించగలదని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ తరువాత పత్రికలవారికి చెప్పారు.

కేంద్రం-రాష్ట్రాల మధ్య సంబంధాల సమస్యపై జరిగిన చర్చలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్, పారిశ్రామికాభివృద్ధి మంత్రి, శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రభృతులు పాల్గొన్నారు.

రాష్ట్రాలకు ఇకపోతే అధికారాలు పెరుగుతున్న

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి వైస్ చాన్సలర్

నెల్లూరులో విద్యార్థుల మెమొరాండం

('ఆంధ్రజ్యోతి' (వతినిది)

నెల్లూరు, ఏప్రిల్ 6— శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ వామనరావు ఉత్సవాలకు హాజరయారు

తెలంగాణాను బాధపడుతున్న ప్రభుత్వ సందర్శనార్థి రాజినామా చేయాలని అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. పోలీసులు బోర్డింగ్ వేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు.

కంద్ర గ్రామంలో హరిజనవాడ దగ్గం

19 ఇండ్లు పరకు గ్రామస్థితి

గూడూరు, ఏప్రిల్ 6— గూడూరు మండలం ఎ మితికి చెందిన కంద్ర గ్రామం హరిజనవాడలో గత నెల 27 వ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో 19 ఇండ్లు దగ్ధమైనవి

15 వేల రూపాయల ఆస్తి నష్టమైనట్టు అంచనా వేశారు

దాని దెబ్బతిన్నవారు ఆఫీసరు శ్రీ జి నాగేశ్వరరావు డి ఎస్ టి తహసీల్దారు శ్రీ రామస్వామి, ఇంజనీరింగ్ సూపర్ వైజర్ శ్రీ సుబ్బారావు ఆసిపాషా, విస్తర అధికారి శ్రీ [illegible] రెడ్డి గ్రామంలో తిరిగి పరిశీలించి బాధితులకు నష్టం అందించారు.

సీలేరులో కార్మికుల సత్యాగహం

డొంకరాయి, (సీలేరు) ఏప్రిల్ 6 — ఇటీవల

సత్యాగ్రహం ప్రారంభించిన కార్మికుల ప్రాణాలను రక్షించే నిమిత్తం యజమానులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారి కోరికలను పరిష్కరించాలని సీలేరు ప్రాజెక్టు బి ఎన్ టి యు. సి. కార్యదర్శి శ్రీ వి వి రమణయ్య విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు ఎస్ కోటయ్య, వి. రాంబాబు జి సత్యనారాయణ గతనెల 30 వ తేదీన సత్యాగ్రహం ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు.

ఒకవైపు సీలేరులో 144 వ సెక్షన్ ప్రవేశపెట్టి

కావేరి సమితి గ్రామంలో కుటుంబ నియంత్రణ శిబిరం

కోహూడుపల్లి, ఏప్రిల్ 6— నెల్లూరు జిల్లా, కావలి పంచాయతి సమితికి చెందిన కోహూడుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యాన ఇటీవల జరుగుతున్న కుటుంబ నియంత్రణ శిబిరాన్ని నిర్వహించారు

జిల్లాలో గ్రామ సర్పంచి శ్రీ పి. రామిరెడ్డి అధ్యక్షత వహించారు. కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు

డాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ పి. శ్రీ సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఆర్ వై, వాయిదు డాక్టర్ జరిశమ్మ, మరియు ఎ తదితరులు మాట్లాడారు.

శిబిరంలో 50 మందికి శస్త్రచికిత్సలు జరిగాయి

శిబిరం ముగింపు సందర్భాన కావలి ఆస్పత్రి సూపరింటెండెంటు ఎ. శ్రీనివాసరావు అతిథి గా విచ్చేసి ప్రసంగించారు

కడపలో ఎల్లవేళలా [illegible]

కడప, ఏప్రిల్ 6— నీటి సరఫరా సమస్యను మార్చిలోపల పరిష్కరించాలని అంగరంగ [illegible] శ్రీ పెద్దిరెడ్డి [illegible] ఇంజనీర్ [illegible] తెలిపారు. [illegible] పరిష్కరించాలని [illegible] రెడ్డి [illegible] తీర్మానించారు.

గుంతకల్ డివిజన్‌లో వ్యాగన్ల సరఫరా

రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు వివరణ

('ఆంధ్రజ్యోతి' (వతినిది)

కడప, ఏప్రిల్ 6 — వర్తకులు అభ్యర్థనల మేరకు 48 గంటల లోపుగా వ్యాగన్లు సమకూర్చడానికి గుంతకల్ డివిజను ప్రయత్నం తగిన స్టాక్ కలదని వర్తకుల అవసరాలను తీర్చుతూంటే రైల్వే అధికారుల వరంగా ఎట్టి అసౌకర్యత గోచరించలేదని సాంకేతికంగా చూపు అవుతున్నదని గుంతకల్ డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ బి వెంకటరమణి తెలియజేశారు

కడప నుంచి 15 వేల అయిదువందల క్వింటాళ్ల పప్పు దేశంలో వివిధ కేంద్రాలకు పరఫరా అయిందని ఈ సంవత్సరంలో 1.80 లక్షల రూపాయలు రైల్వేవారు ఆర్జించడం జరిగిందని ఈ సంవత్సరంలో 4 700 కిలోమీటర్ల మేరకు విస్తరణలను సరఫరా చేశారని అయన తెలిపారు.

గుంతకల్ డివిజన్ అధికారులు చెకపక్ అయిల్ తరలింపుకై చాల అక్కువ వ్యవధిలో రెండువేల నాలు 100 అయిల్ ట్యాంకర్ వ్యాగన్లను సమర్థవంతంగా నడిపారని శ్రీ వెంకటరమణ పిల్లలిందారు.

1968-69 సంవత్సరంలో గుంతకల్ డివిజన్‌లో ఎగుమతి మొత్తం రాబడి రు 8 1 కోటి మెరుగు పుంటుందని, బొగ్గు తదితర సైడ్లను ఎగుమతులు సరఫరా చేసేందుకు వర్తకులకు తదివద్ద కొన్ని వ్యాగన్లు ఏర్పాటుచేస్తే పక్షమైతే ఇతర అధికారులతో సంప్రతించి నిర్ణయించగలమని అయన చెప్పారు

టికెట్టులేని ప్రయాణీకుల నుంచి నెలకు రు 70 వేలు గుంతకల్ డివిజన్ అధికారులు వసూలు చేస్తున్నారని ప్రస్తుత కట్టుదిట్టమైన ఏర్పాట్లను మరింత తీవ్రతరం చేయనున్నారని ఆయన తెలిపారు.

వర్తకులతో జరిపిన చర్చలలో డివిజనల్ సూపరింటెండెంట్‌తో పాటు డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ శ్రీ ఎం. వై తిరింగం, అసిస్టెంట్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. హరియన్న ప్రభృతులు పాల్గొన్నారు

గ్రామోద్యోగుల సహాయ నిరాకరణ

పాలకొండ తాలూకా గ్రామ ఉద్యోగుల సంఘం నిర్ణయం

పాలకొండ, ఏప్రిల్ 6— శ్రీకాకుళం జిల్లా పాలకొండ తాలూకా గ్రామోద్యోగులు పెట్టినవారు ఇటీవల పాలకొండలో సమావేశమై ప్రస్తుతంతో సహాయ నిరాకరణం జరపవలని నిర్ణయించారు.

సభకు జిల్లా గ్రామోద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ జె. వి శ్రమణమూర్తి అధ్యక్షత వహించారు.

పాలకొండ తాలూకా గ్రామోద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ సత్యనందరావు సభికులకు స్వాగతం చెప్పారు.

సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొనగలమని 203 మంది గ్రామోద్యోగులు ప్రతిజ్ఞా పత్రాలను తహసీల్దార్‌కు పంపారు.

అమోస్ అరెస్టు పట్ల శ్రీరాములు మౌనం

ఖమ్మం ఎస్. జి. టి. నాయకుని ఖండన

ఖమ్మం, ఏప్రిల్ 6— తెలంగాణా ఎస్. జి టి ల సంఘం అధ్యక్షులు శ్రీ అమోస్ అరెస్టుపట్ల మౌనంగా విస్మిస్తూ వున్న అఖిలభారత ఉద్యోగుల సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు "పాడిక విధానాన్ని" ఖండిస్తూ, తెలంగాణా ఎస్ జి టి ల సంఘం ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ ఎస్. వి కృష్ణ రావు ఉపాధ్యాయుల సంఘం ఖమ్మం టౌన్ శాఖ అధ్యక్షులు శ్రీ ఎ రామమూర్తి వెలు ఒక ప్రకటన చేశారు.

విధానాలలో మార్పు వస్తేనే అఖిల భారత ఉద్యోగుల సమాఖ్య కార్యదర్శిగా అయనకు బాధ్యతవున్నదని వారు అన్నారు.

సంధ్యాలలో వ్యాయామ మండల వార్షికోత్సవం

సంధ్యాల, మార్చి 6 — శ్రీరామకృష్ణ పరమహంస మహాదాత వ్యాయామ మండలి 40వ వార్షికోత్సవం శ్రీ చిట్టిబాబు ఈశ్వరశర్మ అధ్యక్షతన శ్రీరామనవమి నాడు జరిగింది

మంత్రి ఆధ్వర్యం శ్రీ రాజా పెద్దప్పారాయుడుపేట్ శ్రీ పద్మనాభం ఆధ్యక్షత వహించారు. ఇంజనీరు శ్రీ పెదురుపాటి తిరుపతిరావు వార్షిక నివేదికను చదివారు.

మహాకవి శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రి శ్రీరామాయణ కావ్యతత్వాన్ని గురించి ఉపన్యసించారు.

స్థానిక చిన్నారి యువతీ విద్యార్థులు వినోద కార్యక్రమం జరిపారు. వ్యాయామ క్రీడలలో శ్రీ వెంకటేశ్వర ఉన్నతి గానంగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు

[illegible]

తక్కువ విద్యార్థులతో ఎక్కువ కళాశాలలు

క్రమశిక్షణకు దోహదం కాగలదని వెంకటగిరిలో వైస్-ఛాన్సలర్ అభిభాషణ

వెంకటగిరిటౌన్, ఏప్రిల్ 6—

తక్కువమంది విద్యార్థులలో ఎక్కువ కళాశాలలు వుండడం క్రమశిక్షణకు దోహదం కాగలదని మొన్న ఇక్కడ శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి వైస్-ఛాన్సలర్ శ్రీ పి సి వామనరావు అభిభాషించారు.

వెంకటగిరి విద్యోదయ కళాశాల వార్షికోత్సవానికి శ్రీ వామనరావు అధ్యక్షత వహిస్తూ నేడు కళాశాలలు విరివిగా పెరుగుతున్నాయని. వాటిలోనూ సమస్యలు కూడా పెరుగుతున్నాయని. వదాన సమస్య విద్యార్థులలో క్రమశిక్షణ అని, క్రమశిక్షణ లోపించడానికి ముఖ్యకారణాలలో ఎక్కువ కళాశాలలో విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయి నామమాత్రం అందకుండా పోవడం ఒకటి అని అన్నారు.

ఎక్కువమంది విద్యార్థులలో క్రమశిక్షణ లేకుండా అక్కువ కళాశాలలు వుండడం కంటే అక్కువమంది విద్యార్థులలో మంచి క్రమశిక్షణ తగిన కొన్ని కళాశాలలు వుండడం వాంఛనీయమని అయన వక్కాణించారు

నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్ ఆర్. శంకరన్, వారికోత్సవోపన్యాసం ఇస్తూ, మొక్కబడిన ప్రాంతం అయిన వెంకటగిరిలో విద్యాముఖ ప్రజాసేవ చేస్తున్న ఎయిడెడ్ నేషనల్ సర్వీస్ సొసైటీ అభినందనీయమయిన సంస్థ అని ప్రశంసించారు

మన ప్రజాస్వామ్యం విజయవంతం కావలెనంటే, ప్రజలు విద్యావంతులై చైతన్యవంతులు కావడం చాలా అవసరమని అయన అన్నారు.

అతిత్వరగా మారిపోతున్న ప్రపంచంలో నేటి విద్యార్థికి, పూర్వ విద్యార్థికి ఎంతో మార్పు ఉన్నదనిన. మానసికంగా. సాంకేతికంగా వస్తున్న ఈ మార్పును గమనించి, కొత్త ప్రమాణాలను నెలకొల్పవలసివున్నదని అయన అభిభాషించారు.

కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వై. వి. చలపతిరావు వార్షికనివేదికను సమర్పిస్తూ, ఈ కళాశాల ఉపన్యాసకులుగా ఉత్సాహవంతులైన యువకులు లభించారని. వారి నియామకంలో కేవలం ప్రతిభనే పరిగణనలోకి తీసుకోవడం జరిగినదని చెప్పారు

ఎడ్యుకేషనల్ సర్వీసు సొసైటీ అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింహారావు లౌకిక స్వాగతం పలుకుతూ సంస్థ ఆశయాలను వివరించారు.

కాన్వెంటు వద్దతిన నడ్రమమైన ప్రాథమిక విద్యావ్యాప్తికి చిన్న పిల్లలకు ప్రత్యేక శాలను స్థాపించబోతున్నామని. తరు సంస్థకు సామాన్యులే మూల స్థంభాలని సామాన్యుల సహాయ సహకారాలతోనే ఈ కళాశాల స్థాపన జరిగినదని అయన పేర్కొన్నారు.

కళాశాలకు సొంతభవనాన్ని, ఇతర సౌకర్యాలను ఇంకా సమకూర్చవలసి వున్నదని, ఈవిషయంలో ప్రభుత్వం, విశ్వవిద్యాలయం ప్రజలు తన్నక సహకరించగలరనే ఆశ తమకు వున్నదని అయన అన్నారు

సొసైటీ కార్యదర్శి శ్రీ సత్యనారాయణ బెట్టి వందన సమర్పణం చేశారు.

"బళ్ళారి బంద్"

ఆస్పత్రిలో పచక వసతులు పెంచాలని విద్యార్థుల ఆందోళన

('ఆంధ్రజ్యోతి" (వతినిది)

బళ్ళారి, ఏప్రిల్ 6— స్థానిక మెడికల్ కాలేజీ విద్యార్థులు కదిచిన అయిదు రోజుల నుంచి సమ్మె చేస్తూ నిన్న బళ్ళారి బంద్‌ను విరాంహించారు.

పౌర జీవితం స్తంభించిపోయింది

నిన్న సాయంత్రం జరిగిన బహిరంగ సభకు సుమారు 10 వేల మంది విద్యార్థులు హాజరైనారు. సభకు మునిసిపల్ చైర్మన్ శ్రీ మల్లయ్య అధ్యక్షత వహించారు. విద్యార్థులలో సహకరించగల మని అయన అన్నారు.

ప్రస్తుతం 350 పడకవసతులుగల ఆస్పత్రిని 6 వందలకు పెంచాలని. కళాశాలలో తగిన అధ్యాపక సిబ్బందిని నియమించాలని విద్యార్థులు కదిచిన అయిదు రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు

రాజమండ్రిలో మహావీర జయంతి

రాజమండ్రి, ఏప్రిల్ 6 — జైన ఆధ్యాత్మిక క్షేత్రం అధ్వర్యాన మొన్న మహావీర జయంతి పెద్దయెత్తున జరుపబడింది. ఈవర్ధంతిగా శ్రీధానందభూమిలో జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ జీవకారుణ్య సంఘ వ్యవస్థాపకులు స్వామి కారుణ్యానంద మహావీరుని జీవితాశయమైన అహింస, సంయమాలను ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు.

మద్రాసు నివాసి రిషబ్‌దాస్ స్వామి ప్రసంగిస్తూ, మహావీరుడు తమ 30వ యేట ప్రాపంచిక వివయాలను పరిత్యజించి 40 సంవత్సరాలపాటు అహింసను గురించి, ప్రతిఒక్కరు తమ అత్మను జయించాలని గురించి ప్రభోదించారని. ప్రతి మానవునిలోను అసలు మానవుణ్ణి పేర్కొంటూ పశ్చాత్యాదరణకు పూనుకొనేటట్టు బోధించారని, మహావీరుడు జైనమతం ప్రచారానికంటే కూడా అహింసా ప్రచారానికి, జీవకారుణ్యానికి ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇచ్చారని అన్నారు. శ్రీ ఎ. ఆర్. జైన్ స్వాగతం చెప్పారు.

సభానంతరం మహావీరుని జీవితం చిత్రకథ, "సిద్ధచక్ర" అనే నాటిక. "భారత దేశంలో జైనమందిరాలు" అనే తెలుగుచిత్రం ప్రదర్శించారు.

శ్రీ వి. సి. జోరా వందనసమర్పణ గావించారు.

పూరి శంకరాచార్య భీమవరం రాక

భీమవరం, ఏప్రిల్ 6—ఇక్కడి శ్రీరామపురంలో ఆధ్యాత్మప్రచారక సంఘస్థాపకులు శ్రీ పురాణపండ రామమూర్తి ఆధ్వర్యాన జరుగుతున్న శ్రీరామయాగాన్ని వర్యవేక్షించే నిమిత్తం జగద్గురు పూరీ శంకరాచార్య, అఖిలభారత ధర్మసంఘం అధ్యక్షులు స్వామి పరమానంద సరస్వతి మహారాజ్ శనివారం రాత్రి ఇక్కడికి చేరుకున్నారు.

శ్రీరామమూర్తి, అనేక మంది భక్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వస్తివాచకంతో వీరిని యాగశాలకు తీసుకు వెళ్ళారు

అక్కడ జరుగుతున్న క్రతువులను ఉభయ స్వాములు సంతోషాన్ని వ్యక్తపరచారు.

శ్రీ నండూరి గన్నేశ్వరరావు ఇంటివద్ద స్వాములు బసచేశారు. నిన్న ఉదయం యాగశాలకాద్ద పేలాది భక్తుల సమక్షాన గోపూజ జరిపించినదన, జగద్గురు పూరీ శంకరాచార్య తమ సందేశాన్ని ఇచ్చారు.

పూరీ శంకరాచార్యకు సంస్కృతంలో స్వాగతపత్రాన్ని సమర్పించారు.

శ్రీకాకుళంలో హంతకునికి మరణ శిక్ష

('ఆంధ్రజ్యోతి" (వతినిది)

శ్రీకాకుళం, ఏప్రిల్ 6— సుందరాపురం వాసి పుట్టు పూర్వారి నరసింహులు అనే వ్యక్తిపై హత్య నేరం ఋజువు అయినందున, జిల్లా అడిషనల్ సెషన్స్ జడి మరణ శిక్ష విధించారు. పూర్వారి రమణమ్మ అనే రెండవ ముద్దాయిపై నేరం ఋజువు కానందున ఆమెను విడిచిపెట్టాలని తీర్పు చెప్పారు.

శ్రీకాకుళం జిల్లా సుందరాపురం గ్రామంలో మొదటి ముద్దాయి 1968 సెప్టెంబర్ 8 వ తేదీ రాత్రి తన మామగారైన మహా రామమూర్తిని కత్తితో పొడిచి చంపినట్లు మాతా, కళావతి, పందిరపల్లి సత్యం అను వారిని కూడా పొడిచి పారిపోయినట్లు ప్రాసిక్యూషన్ వారి కథనం ప్రకారం తెలుస్తున్నది. శ్రీకాకుళం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. అప్పలకొండ, నరసన్నపేట సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. వెంకటరావు సహాయంతో ముద్దాయి విశ్వాసంలోకి తీసికొని దర్యాప్తు జరిపించారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ డి. నైనా, డాక్టరి ప్రాసిక్యూషన్ తరఫున వాదించారు.

వెంకటరమణశాస్త్రి (వతినిధి ఎళేశ్వరాసు ప్రశంసించారు.

శ్రీగంటి శ్రీరామమూర్తి సాహిత్యోపన్యాసములను ఏర్పాటు చేయడంలో గల వుద్దేశాలను వివరించారు.

శ్రీ ఉప్పల శ్రీరామమూర్తి శ్రీ దుప్పూరి వెంకటరమణశాస్త్రిని కవిసమితి ఎడమ చందన వస్త్ర తాంబూలాదులతో సత్కరించారు.

లనకాపల్లిలో సాహిత్య సభ

పిఠాపుర్నం, ఏప్రిల్ 6— అనకాపల్లి లింగమూర్తి హాలులో ఆదివారం సాయంకాలం కవితా సమితివారు "కళాప్రపూర్ణ" కవులు దివిసీతారామశాస్త్రి భాషా పద్య రూప విషయంపై సాహిత్యోపన్యాసం ఏర్పాటు చేశారు.

ప్రముఖ భాషాతత్వవేత్త శ్రీ దుప్పూరి వెంకటరమణశాస్త్రి పాల్గొనారంగా ఈ విషయాన్ని గురించి ఉపన్యసించారు.

ఈ కార్యక్రమానికి శ్రీ మొక్కపాటి ఋష్యరాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ గంటి శ్రీరామమూర్తి స్వాగతం చెప్పారు. శ్రీ అకొండి లక్ష్మీనరసింహం, శ్రీ కిట్టాయి ఎర్రాస్వామి శ్రీ దుప్పూరి తత్కరించారు.

ఉత్తర విశాఖ గ్రామంలో వ్యక్తిపై కత్తులతో దాడి

('ఆంధ్రజ్యోతి' (వతినిది)

హైదరాబాద్, ఏప్రిల్ 6— విశాఖపట్నం ఉత్తర ప్రాంతంలోని రామపాదకు చెందిన తమ్మయ్యరెడ్డి అనే వ్యక్తిపై గత ఇద్దరు వారినాడు కొ తాతయ్య మరి కలుపుకుని దుండగులు కర్రలతోను, కత్తులతోను దాడి చేశారని రాత్రి పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన వార్తల వల్ల తెలుస్తున్నది

స్థానికవర్గ కలహాలవల్ల ఈదాడి జరిగినట్లు విడికలవుతున్నది

గుంటూరు జిల్లా గురజాల తాలూకా రైపుగ్రామంలో మరొక దాడి జరిగింది ఆ గ్రామానికి చెందిన ఆర్. వెంకటేశ్వర్లు, ఆర్ రామయ్య అనే వ్యక్తులపై అదే గ్రామానికి చెందిన దుగ్గరాజు మరి నలుగురు వ్యక్తులు గత బుధవారంనాడు దాడిచేశారు. తత్పరితంగా రామయ్యకు తీవ్ర మైన గాయాలు తగిలాయి. వ్యక్తిగత విద్వేషాల వల్ల ఇట్టి దున్నంఘటన జరిగినట్టు తెలుస్తున్నది

అటవీశాఖ సిబ్బందికి శిక్షణ

సూదికొండలో ముగింపు

కొదుకొండ, ఏప్రిల్ 6 — సూదికొండలో పారెపు గార్డుల శిక్షణ ముగింపు ఉత్సవం తూర్పుగోదావరి జిల్లా పారెస్టు అకాడమీ శ్రీ ఏ ఎస్. మూర్తి అధ్యక్షతన జరిగినది.

సభకు రాజమండ్రిలోని అటవీశాఖ వర్కింగ్ ప్లాంట్ అధికారి శ్రీ కె జె సి. టి ప్రారంభించారు. సివియర్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ శ్రీ టి శంకరయ్య నివేదికను చదివారు. జూనియరు ఇన్‌స్ట్రక్టరు ఆర్. శ్రీరాములు, శ్రీ డి సూర్యనారాయణమూర్తి మాట్లాడారు. సూదికొండ రేంజరు శ్రీ టి. ఎర్రయ్యదొర తొలుత స్వాగతం పలికారు.

జాతీయకవి డాక్టరు శ్రీపాద వేంకట సోమయాజులు అందరిని విద్యాంతో అభినందించారు.

శ్రీ మారెడ్డి సతీమణి శ్రీమతి సుందరమ్మ అన్ని రంగాలలోను విజేతలైన గార్డులకు సర్టిఫికేట్లను, పీర్లను, బంగారు మెడల్సు వర్తిపికెసను సంచిపెట్టారు.

అయిదు వేల రూపాయల ఖరీదుచేసే చేతి కళ్ళజోళ్లను పట్టుకొని కెసుపెట్టిన రాజమండ్రి వర్కింగ్ ప్లాంట్ రేంజరు శ్రీ ఎస్. వేంకట్రాయుడు చీఫ్ కన్సర్వేటరు నందినిసరిదాద్ద రొళ్ళిం దు. 40 లను శ్రీ మారెడ్డి అందజేశారు.

అసిస్టెంటు కన్సర్వేటరు శ్రీ భట్టాచార్య వందన సమర్పణలతో సభ ముగిసినది.

పూర్వ విశాఖ

[illegible]

[illegible]

"ఆకాశ వాణి"

మంగళవారం ఏప్రిల్ 8

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిసుధావళి. 6.50 పొరుగుసేవలు, 7.00 తెలుగులో వార్తలు, 7.45 సంగీత శిక్షణ (జూనియర్లకు) 8.15 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 పనిలోవాణి. 1.30 ఆంగ్లములో వార్తలు, 1.40 వసిదివంటలు 1.50 తెలుగులో వార్తలు, 2.00 వాతావరణసూచన, సా॥5.55 స్థానిక ప్రకటనలు. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.00 ప్రాంతీయ వార్తలు, 6.10 పురాణ కాలక్షేపం. 6.30 కల్పలత. 7.00 తెలుగులోవార్తలు, 7.15 ఎంటసీమలు. 7.45 రేడియో వార్తావాహిని. 8.15 ఢిల్లీ మంచి రికార్డు, 8.20 గానసుధ 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఏ టూ డు తి వా సీ లు—రూపకం 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్—ఎ

4054 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం. 6.35 భక్తిరంజని. 7.00 తెలుగులో వార్తలు, 7.15 విజయవాణివలె. 7.45 సంకీర్తనం, 7.55 మా కిముకావళి. 8.00 హిందీలోవార్తలు. 8.15 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 పనిలోవాణి, 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులోవార్తలు, సా॥ 5.55 ప్రసార విశేషాలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 పల్లెటూరి దారులకు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పద్యపఠనం, 7.30 లలితగీతం, 7.45 వార్తావాహిని. 8.00 మీరుకోరిన పాటలు, 8.40 గానసుధ 9.00ఆంగ్లంలో వార్తలు, 9.15 ఏరూరు తివ సీలు—రూపకం 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

289 మీ (1040 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లంలో వార్తలు 6.45 సుగంధసంగీత 7.00 వయోలిన్ మా॥ 2.00 శాస్త్రీయ సంగీత. 2.30 శ్రీల కార్యక్రమం, 8.00 ప్రసంగం 8.15 రేడియో న్యూసరీల్ 9.00 చిత్రనటి పేజీ 9.15 ఉర్దూలో వార్తలు, 10.00టూమోరో 10.30 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.30 నేటి కార్యక్రమ వివరణ, 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సంగీత మృతం, 8.45 గీతమంజరి 10.30 హామాలై, 10.55 ఆంగ్లంలోవార్తలు, మ॥ 1.00 శ్రీలకు (తమిళం) 1 30 చిత్రగానం 1.40 వాద్య గోష్ఠి, సా॥ 5.30 కార్మికులకార్యక్రమం, 6.00 విరాసనసంగీతం, 6.30 వాద్యసంగీతం, 6.40 చిత్రగానం 7.30 వ్యవసాయదాదులకు, 8.00 పుస్తకపఠనం, 8.15 దుబాష్‌దీదు నాటిక, 8.45 వాద్య సంగీతం 9.00 ఆంగ్లంలోవార్తలు, 11.00 జనగణమన, ప్రసారమాసమాప్తి

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ 6.55 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత పింజరి కీర్తనలు గోవిందరాజన్ 8.15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలోవార్తలు. 6.30 మద్రాసు ఎ పలె, 6.30 వీరయోధుడు గాంధీజీ ప్రసంగం 7.00 తెలుగులోవార్తలు 7.10 ఎమ్. ఎస్. విశ్వనాథన్ 7.45 చిత్రగానం. 8.15రేడియో న్యూసరీల్ 8.25ఇతరప్రాంత సంగీతం 9.00 ఆంగ్లంలోవార్తలు, 9.15 ఢిల్లీమంచి రికార్డు, 10.30 ఆంగ్లంలోవార్తలు, 10.35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

దుమ్మగూడెం వద్ద గోదావరి నదిలో బాలుని మృతి

('ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, ఏప్రిల్ 6— ఇక్కడివలకి 10మైళ్ళ దూరానగల దుమ్మగూడెంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన ఎడవ తరగతి విద్యార్థి శ్రీ ఎం. పీరాజు మొన్న గోదావరినది కాలువను దాటుతుండగా లోతుసీటిలో మునిగి చనిపోయాడు.

అతనిమృతదేహం మొన్నపైకి తేలింది.

తక్కువ విద్యార్థులతో ఎక్కువ కళాశాలలు

క్రమశిక్షణకు దోహదం కాగలదని వెంకటగిరిలో వైస్-ఛాన్సలర్ అభిభాషణ

వెంకటగిరిటౌన్, ఏప్రిల్ 6—

తక్కువమంది విద్యార్థులలో ఎక్కువ కళాశాలలు వుండడం క్రమశిక్షణకు దోహదం కాగలదని మొన్న ఇక్కడ శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి వైస్-ఛాన్సలర్ శ్రీ పి సి వామనరావు అభిభాషించారు.

వెంకటగిరి విద్యోదయ కళాశాల వార్షికోత్సవానికి శ్రీ వామనరావు అధ్యక్షత వహిస్తూ నేడు కళాశాలలు విరివిగా పెరుగుతున్నాయని. వాటిలోనూ సమస్యలు కూడా పెరుగుతున్నాయని. వదాన సమస్య విద్యార్థులలో క్రమశిక్షణ అని, క్రమశిక్షణ లోపించడానికి ముఖ్యకారణాలలో ఎక్కువ కళాశాలలో విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయి నామమాత్రం అందకుండా పోవడం ఒకటి అని అన్నారు.

ఎక్కువమంది విద్యార్థులలో క్రమశిక్షణ లేకుండా అక్కువ కళాశాలలు వుండడం కంటే అక్కువమంది విద్యార్థులలో మంచి క్రమశిక్షణ తగిన కొన్ని కళాశాలలు వుండడం వాంఛనీయమని అయన వక్కాణించారు

నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్ ఆర్. శంకరన్, వారికోత్సవోపన్యాసం ఇస్తూ, మొక్కబడిన ప్రాంతం అయిన వెంకటగిరిలో బహుముఖ ప్రజాసేవ చేస్తున్న ఎయిడెడ్ నేషనల్ సర్వీస్ సొసైటీ అభినందనీయమయిన సంస్థ అని ప్రశంసించారు

మన ప్రజాస్వామ్యం విజయవంతం కావలెనంటే, ప్రజలు విద్యావంతులై చైతన్యవంతులు కావడం చాలా అవసరమని అయన అన్నారు.

అతిత్వరగా మారిపోతున్న ప్రపంచంలో నేటి విద్యార్థికి, పూర్వ విద్యార్థికి ఎంతో మార్పు ఉన్నదనిన. మానసికంగా. సాంకేతికంగా వస్తున్న ఈ మార్పును గమనించి, కొత్త ప్రమాణాలను నెలకొల్పవలసివున్నదని అయన అభిభాషించారు.

కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వై. వి. చలపతిరావు వార్షికనివేదికను సమర్పిస్తూ, ఈ కళాశాల ఉపన్యాసకులుగా ఉత్సాహవంతులైన యువకులు లభించారని. వారి నియామకంలో కేవలం ప్రతిభనే పరిగణనలోకి తీసుకోవడం జరిగినదని చెప్పారు

ఎడ్యుకేషనల్ సర్వీసు సొసైటీ అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింహారావు లౌకిక స్వాగతం పలుకుతూ సంస్థ ఆశయాలను వివరించారు.

కాన్వెంటు వద్దతిన నడ్రమమైన ప్రాథమిక విద్యావ్యాప్తికి చిన్న పిల్లలకు ప్రత్యేక శాలను స్థాపించబోతున్నామని. తరు సంస్థకు సామాన్యులే మూల స్థంభాలని సామాన్యుల సహాయ సహకారాలతోనే ఈ కళాశాల స్థాపన జరిగినదని అయన పేర్కొన్నారు.

కళాశాలకు సొంతభవనాన్ని, ఇతర సౌకర్యాలను ఇంకా సమకూర్చవలసి వున్నదని. ఈవిషయంలో ప్రభుత్వం, విశ్వవిద్యాలయం ప్రజలు తన్నక సహకరించగలరనే ఆశ తమకు వున్నదని అయన అన్నారు

సొసైటీ కార్యదర్శి శ్రీ సత్యనారాయణ బెట్టి వందన సమర్పణం చేశారు.

"బళ్ళారి బంద్"

ఆస్పత్రిలో పచక వసతులు పెంచాలని విద్యార్థుల ఆందోళన

('ఆంధ్రజ్యోతి" (వతినిది)

బళ్ళారి, ఏప్రిల్ 6— స్థానిక మెడికల్ కాలేజీ విద్యార్థులు కదిచిన అయిదు రోజుల నుంచి సమ్మె చేస్తూ నిన్న బళ్ళారి బంద్‌ను విరాంహించారు.

పౌర జీవితం స్తంభించిపోయింది

నిన్న సాయంత్రం జరిగిన బహిరంగ సభకు సుమారు 10 వేల మంది విద్యార్థులు హాజరైనారు. సభకు మునిసిపల్ చైర్మన్ శ్రీ మల్లయ్య అధ్యక్షత వహించారు. విద్యార్థులలో సహకరించగల మని అయన అన్నారు.

ప్రస్తుతం 350 పడకవసతులుగల ఆస్పత్రిని 6 వ

"నేనే మంత్రి అయితే....."

శ్రీ ఎన్. పి. సింగ్ వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 6—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వప్రధానకార్యదర్శిగా ప్రస్తుతంవున్న వారికి ప్రత్యామ్నాయంగా సీనియర్ తెలంగాణా అధికారిగాని లేక కేంద్ర ప్రభుత్వ అధికారిగాని ప్రధాన కార్యదర్శిగా నియమించాలంటూ మార్చి 31 న ఇక్కడ కేంద్ర ఉపమంత్రి శ్రీ జె. వి. మున్యాల రావు చేసిన ప్రకటనపై వ్యాఖ్య చేయవలసిందిగా విలేకరులు నిన్న కేంద్ర హోంశాఖ కార్యదర్శి శ్రీ ఎన్. పి. సింగ్‌ను అడిగారు.

శ్రీ సింగ్: "నేనే కేంద్రమంత్రిని అయితే అటువంటి మాట ఎప్పుడూ అని వుండేవాడను కాను."

అందువలనవే మీరు మంత్రి కాలేదు అని ఒక విలేకరి అడగగానే అందరూ పెద్ద పెట్టున నవ్వారు.

సింగరేణి కార్మికుల హెచ్చరిక

రిట్రెంచ్ చేసినవారిని పనిలో చేర్చుకొనని పక్షంలో సమ్మె

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 6 — రిట్రెంచి చేసిన కార్మికులను తిరిగి పనిలోకి చేర్చుకొనని పక్షంలో సింగిరేణి బొగ్గుగనులలో పనిచేస్తున్న 35000 మంది కార్మికులు ఈ నెల ఆఖరివారంలో సమ్మెప్రారంభించగలరని కార్మికసంఘం కార్యదర్శి ఎం. రామలు వెల్లడించారు.

కంపెనీ ప్రస్తుత సంక్షోభం నుంచి బయటపడే నిమిత్తం తెలంగాణా మిగులు విద్యుచ్ఛక్తి రెండుకోట్ల టేటాయిందాలని కోరుతూ కార్మికసంఘం అధ్యక్ష కార్యదర్శులు ముఖ్యమంత్రికి ఒకమెమొరాండం సమర్పించారు.

అస్పృశ్యతా సమస్యపై శంకరాచార్య ప్రకటన

హిందూమత నాయకులు ఖండించాలని కేంద్రమంత్రి జగ్‌జీవన్‌రామ్ ప్రకటన

లేకపోతే హరిజనులు తమ స్థానాన్ని గురించి పునరాలోచన చేసికొనవలసి రాగలదని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6—

హిందూమత నాయకులు, అస్పృశ్యతపై పూరీ శంకరాచార్య అభిప్రాయాలతో విభేదించకపోయినట్లయితే, హిందూ సమాజంలోను, మతంలోను తమ స్థానం గురించి హరిజనులు నిశ్చయించుకోవలసి వస్తుందని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న హెచ్చరించారు.

తన 81వ జన్మదినోత్సవం సందర్భంగా ఢిల్లీ పౌరులు చేసిన సన్మాన సభలో మాటాడుతూ ఈ హెచ్చరిక చేశారు. ఆ సన్మాన సభకు లోకసభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

అస్పృశ్యులు వివిధ రకాల సాంఘిక వివక్షతల మూలంగా బాధలు పడుతున్నారని, దాటికిరోడుగా పాట్నాలో మార్చి 29వ తేదీన పూరీ శంకరాచార్య చేసిన ప్రకటన అమూలంగా వచ్చిందని ఆయన అన్నారు.

శంకరాచార్య ప్రకటనపై హిందూ నాయకుల అభిప్రాయాలకొరకు తాను వేచి ఉన్నానని; కొంతమంది తమ విరసనను తెలియజేశారని, పార్లమెంటు కూడా తన ఆందోళనను వెలిబుచ్చిందని. ఆయన చే, పార్లమెంటు వెలువల ఆ ప్రకటనకు విరసన తెలియజేసిన వారిలో ఎక్కువ మంది హిందూమతేతర నాయకులు లేక రాజకీయ నాయకులేనని, కాని, హిందువులలో మత నాయకులుగా గుర్తింపబడినవారు, మొత్తం మీద మౌనంగా ఉన్నారని శ్రీ జగజీవన్ రామ్ చెప్పారు.

భారతదేశంలోని అస్పృశ్యులను శంకరాచార్య ఒక పదార్థ చేసివారని. అందువలన హిందూ సమాజంలోను, మతంలోను తమ స్థానాన్ని గురించి వారు నిశ్చయించుకోవలసి ఉందని, అదేవిధంగా హిందువులకు కూడా అయిన ప్రకటన ఒక పదార్థవంటిదని, హిందువులలో ఎంతమంది దానికి విరసన తెలియజేస్తారో చూడవలసి ఉంది. హిందూమత ప్రాథమికసూత్రాలలో అస్పృశ్యత భాగం కాదని నిర్ద్వంద్వంగా వారు ప్రకటిస్తారో లేదో తాను వేచిచూడదలచుకున్నానని శేంద్రి మంత్రి అన్నారు.

పి. ఎస్. పి. ఖండన

అస్పృశ్యతపై శంకరాచార్య, ఆర్. ఎస్. ఎస్. నాయకుడు శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్‌లు చేసిన ప్రకటనపట్ల కాంగ్రెసు పార్టీ, కేంద్ర ప్రభుత్వం పట్ల నట్లు ఉన్నాయని ప్రజాసోషలిస్టుపార్టీ నిన్న విమర్శించింది.

నిన్న ఢిల్లీలో విడుదలచేసిన ప్రకటనలో పి ఎస్. పి. సంయుక్త కార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్ ఈ విమర్శ చేశారు. శంకరాచార్య కేవలంకేవలం దిక్కరించినా కాదు అయిన ఆ ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ ఎన్.సి. చటర్జీ విమర్శ

అస్పృశ్యతను శంకరాచార్య సమర్థించడం హిందూ సమాజానికి పెద్ద మచ్చని పార్లమెంటు సభ్యుడు, అఖిల భారత హిందూ మహాసంఘం అధ్యక్షులుఅయిన శ్రీ ఎన్. సి. చటర్జీ ఒక ప్రకటనలో ఖండించారు. పాట్నాలో విశ్వ హిందూధర్మ సమ్మేళన అధ్యక్షులు శ్రీ కె.ఎన్. సహాయ, డైరెక్టర్ శ్రీ ఎం.ఎ. దేశపాండేలకు పంపించిన లేఖలో ఆయన ఈ విమర్శ చేశారు. ఆ లేఖను నిన్న ఢిల్లీలో విడుదలచేశారు.

శంకరాచార్య ప్రకటనను స్పష్టంగా ఖండించవలసిన బాధ్యత సమ్మేళన నిర్వాహకులుగా వారి మీద ఉందని ఆయన ఆ లేఖలో తెలియజేశారు.

శంకరాచార్యపై పాట్నా కోర్టులో కేసు దాఖలా

పాట్నా, ఏప్రిల్ 6 — భారత శిక్షాస్మృతి 153 (ఎ) నిబంధన క్రింద అస్పృశ్యతా నివారణ చట్టంలోని 7 (సి) నిబంధన క్రింద పూరీ శంకరాచార్యపైన, పాట్నా న్యాయస్థానం మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ బి.వి. దేశపాండేపైన స్థానిక ఎస్.డి.ఓ. కోర్టులో కేసు పైన చేశారు.

సమాజ్‌వాది యువజన సభ రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ శివానంద్ తివారి శంకరాచార్య ప్రకటన మూలంగా దేశ సమైక్యతకు, శాంతికి ప్రమాదం ఏర్పడిందని తన పిటిషన్‌లో తెలియజేశారు. శంకరాచార్య అభిప్రాయాలను బలపర్చడంద్వారా దేశపాండే కూడా చట్టాన్ని తిక్కరించారని ఆయన ఆరోపించారు.

ఎస్.డి.ఓ శ్రీ గణేష్‌ప్రసాద్ ఈ విషయాన్ని విచారించి, మే అయిదవ తేదీకి విచారణ వాయిదావేసి వస్త్రాన్ మేజిస్ట్రేట్‌ను కోరారు.

త్రాగేనీటిలో ఫ్లోరైడ్ పదార్థాల తగ్గింపు

భూగర్భ సర్వేశాఖ పథకం

హైదరాబాద్, ఏప్రిల్ 6— త్రాగేనీటిలో ఫ్లోరైడ్ పదార్థాలను తగ్గించేందుకు ఒక ఉత్తమ విధానాన్ని భారత భూగర్భ సర్వేశాఖ దక్షిణ మండలం కార్యాలయం రూపొందించింది.

నీటిలో మెగ్నీషియం ఆక్సైడ్ ఉపయోగించి ఈ విధానం నిర్వహిస్తారట. దీనివల్ల దంతక్షయం, కీళ్ళనొప్పులవంటి జబ్బులను నిరోధించడానికి వీలు కలుగుతుంది.

భూగర్భ సర్వేశాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ పి. కరుణాకరన్ యు. ఎన్. ఐ. విలేకరితో మాట్లాడుతూ ఇప్పటివరకు జరిపిన ప్రయోగాలను బట్టి ఫ్లోరైడ్‌తోవున్న నీటి లీటర్ల మంచినీటిని శుద్ధిచేయడానికి ఈ విధానంలో ఏడు రూపాయల మాత్రమే ఖర్చుకాగలదని చెప్పారు.

ఒక లీటర్ నీటిలోని పది పి. పి. ఎమ్‌ల ఫ్లోరైడ్‌ను ఒకగ్రాము మెగ్నీషియం ఆక్సైడ్‌తో 0.6కు తగ్గించవచ్చునని ఆయన అన్నారు.

నల్లగొండ, కృష్ణా, నెల్లూరు, అనంతపూర్ జిల్లాలలో ఫ్లోరైడ్ తక్కువగా వున్నందున అక్కడ ఖర్చుకూడాతక్కువగా వుంటుందని శ్రీ కరుణాకరన్ వివరించారు.

వరద నివారణకు కేంద్రం సహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6— 1968-69వ సంవత్సరంలో వరదల నివారణ పథకాలను అమలుపరచడంలో అదనపు వ్యయాన్ని భరించడానికి కేంద్ర ప్రభుత్వం నీటిపారుదల విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖ పదు రాష్ట్రాలకు మొత్తం 8.30 కోట్ల రూపాయల మేరకు ఋణాలను మంజూరు చేసింది.

ఆంధ్రప్రదేశ్‌కు అయిదు లక్షలు లభించాయి. బీహారుకు 90 లక్షలు, హరియానాకు 8 లక్షలు, ఉత్తర ప్రదేశ్‌కు 90 లక్షలు సమకూరాయి.

సవరణ

ఏప్రిల్ 3వ తేదీ "ఆంధ్రజ్యోతి"లోని "వరంగల్ చెరువులో బాలిక శవం" అన్న శీర్షికతో ప్రచురించిన వార్తను "కాకతీయుడు చెరువులో" అని చదువుకోవ ప్రార్థన.

పాఠ్యపుస్తకాల ధరలు, పంపకం

కేంద్ర విద్యామంత్రి సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6—

వీలైనంత తక్కువ ధరలో పాఠ్య పుస్తకాలను ప్రచురించాలని, పాఠ్యపుస్తకాల సంఖ్యను పరిమితం చేయాలని, కనీసం నాలుగు లేక అయిదు సంవత్సరాల వరకు మార్చకూడదని కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నేడు రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

పాఠ్య పుస్తకాల ప్రచురణలో రాష్ట్ర ప్రభుత్వాలకు సాంకేతికంగాను, ప్రింటింగ్ సౌకర్యాలు కలిగించడం ద్వారాను కేంద్రం సహాయం చేస్తుందని ఆయన చెప్పారు.

కొత్తగా ఏర్పాటుచేసిన పాఠ్యపుస్తకాల జాతీయ బోర్డు ప్రథమ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. జాతీయ సమైక్యతాసంపదని పెంపొందించి ఈ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. పాఠ్య పుస్తకాల సమస్య చాలా పెద్దదని, ప్రతి సంవత్సరం లక్షలాది పుస్తకాలు కావలసి వుంటాయని, అందువలన వాటి ధర తగ్గించేందుకు సబ్సిడీ ఇవ్వడం సాధ్యం కాదని ఆయన చెప్పారు.

పాఠ్య పుస్తకాల ఉత్పత్తి, పంపకం, ప్రతి పాఠ్యాంశంలోను దేశం మొత్తంమీద కొన్ని ఉమ్మడి పుస్తకాలను పెట్టడం ఎల్లప్పుడు సాధ్యాసాధ్యమని మెడుగునపడడం అందుకు తగిన యంత్రాంగం ఏర్పరచడం మొదలైనవి పాఠశాలల పిల్లలకు పాఠ్య పుస్తకాలు అందించే కార్యక్రమంలో ముఖ్యమైన విషయాలని మంత్రి చెప్పారు.

ధరలను తగ్గించేందుకు, పెద్దఎత్తున ఉత్పత్తిచేసే పద్ధతిని అనుసరించడం ప్రతి పుస్తకాన్ని వీలైనంత పెద్ద సంపుటిగా తీసుకురావడం ఒక్కటే ప్రత్యామ్నాయ మార్గమని ఆయన చెప్పారు.

పుస్తకాల ప్రచురణ విషయం ప్రస్తావించి, దేశంలో కేంద్ర ప్రభుత్వరంగంలో ఇప్పటికే మూడు అచ్చు యంత్రాలు వున్నాయని, ఇతర రాష్ట్రాలలో అటువంటి ప్రెస్సులను ఎక్కువ పెట్టడానికి పశ్చిమ జర్మనీ, రష్యాలతో సంప్రతింపులు జరుగుతున్నాయని డాక్టర్ రావు చెప్పారు.

విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు లభ్యమయ్యేటట్టు చేయడానికి విద్యామంత్రి మూడు అంశాల కార్యక్రమాన్ని సూచించారు. పేద విద్యార్థులకు వీలైనంతవరకు ఉచితంగా పుస్తకాలను ఇవ్వడం, అన్ని పాఠశాలలో మాధ్యమపుస్తకాలాగారాలను ఏర్పాటు చేయడం, ప్రస్తుత సంవత్సరంలో గుర్తింపు కలిగిన విద్యార్థులకు వచ్చే సంవత్సరం పాఠ్యపుస్తకాలు బహూకరించడం అనే కార్యక్రమంలో భాగాలు.

కుటుంబ నియంత్రణకు తీవ్ర చర్యలు : కేరళ గవర్నర్ వివరణ

తిరువేంద్రం, ఏప్రిల్ 6 — జనాభా సమస్య పెరుగుదల 'శాపాన్ని' ప్రతిపనిందరికీ గర్భ స్రావాలను చట్టబద్ధం చేయడంతో బాటు మరికొన్ని తీవ్రమైన చర్యలు తీసుకోవాలని కేరళ గవర్నర్ శ్రీ వి. విశ్వనాథన్ అన్నారు.

హిందూస్తాన్ లేటెక్స్ సంస్థ కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించిన 'నిరోధ్' ఫ్యాక్టరీని ప్రారంభిస్తూ కుటుంబ నియంత్రణ సందేశం దేశంలో ప్రతి ఇంటింటికీ కొనిపోవాలని, కుటుంబ నియంత్రణ ప్రాధాన్యతను శ్రీలు గ్రహించేటట్టుగా చేయడంపై కార్యక్రమాల జయాపజయాలు ఆధారపడి వున్నాయని అన్నారు.

నదీజలాలసమస్యపై ఆంధ్రప్రభుత్వ వైఖరి

ట్రిబ్యునల్ నివేదనకు కారణమని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ పాటిల్ ఆరోపణ

బెంగుళూరు, ఏప్రిల్ 6—

కృష్ణానదిలో ప్రవహించే నీటిపరిమాణం విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "తగాదా" పెడుతున్నందున, ఆ వివాదాన్ని మధ్యవర్తి తీర్పుకు పంపించకుండా మరి ఒక మార్గం లేదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ నిన్న ఇక్కడ చెప్పారు.

నిన్న సాయంత్రం ఆయన ఢిల్లీ నుంచి తిరిగివచ్చిన తరువాత వ్రతికా విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

ఈ విషయంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కదిలి త్రిసభ్య ట్రిబ్యునల్‌లోని మధ్యస్థ న్యాయమూర్తుల పేర్లను తెలియజేయవలసిందని ప్రధాన న్యాయమూర్తిని కోరుతుందని ఆయన చెప్పారు.

ఈ సమస్యకు సంబంధించిన కేంద్ర మంత్రితోను, ప్రధానమంత్రితోను అంతకుముందు జరిపిన చర్చల దృష్ట్యా, మధ్యస్థ ముఖ్యమంత్రులను సమావేశ పర్చడంలో కేంద్రప్రభుత్వం ఆలోచనలో ఒక ప్రతిపాదన ఉందని కానప్పటికీ అనట్టు శ్రీ పాటిల్ చెప్పారు. కాని, అలాంటి ప్రతిపాదన ఏదీ లేదని, సమస్య పరిష్కారం పొందనకు ముగ్గురూ కలసి మాట్లాడుకోవలసివుందని ప్రధాని చెప్పారని ఆయన తెలియజేశారు.

ఇంతవరకు జరిపిన సమీక్షల ప్రకారం కృష్ణానదిలో ప్రవహించే నీటి పరిమాణం 2178 శతకోటి మనవుపడుగులు ఉంటుందని ఇందులో 75 శాతంపై ఆధారపడవచ్చునని తెలిందని శ్రీ పాటిల్ చెప్పారు. ప్రవాహ లెక్కలను విశ్లేషణ వల్ల గత యాభై సంవత్సరాలనుంచి పేరిందిన లెక్కల ఆధారంతో ఈ మొత్తం తేల్చారు.

దాని ప్రాతిపదికపై నిష్కర్షం చేసుకోవాలని తాను కోరాను. కాని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆ సంఖ్యను అంగీకరించే స్థితిలో తమ ప్రభుత్వం లేదని చెప్పారని, అందువలన, కాలం వృథాచేయకుండా, ఆ సమస్యను మధ్యవర్తి తీర్పుకు పంపించేందుకు అంగీకరించినట్టు మైసూరు ముఖ్యమంత్రి చెప్పారు.

కృష్ణా, గోదావరి నదీజలాల విషయంలో ఒకటి లేక రెండుట్రిబ్యునల్స్ ఉంటాయా అని అడిగిన ప్రశ్నకు ఆ విషయం తాను చెప్పలేనన్నారు.

సమావేశాన్ని ఏర్పాటుచేసిన ఉపప్రధాని గోదావరి నదీజలాల వివాదానికి సంబంధించిన పక్షాలు పేరని చెప్పడంమూలంగా, కృష్ణాజలాల విషయంమాత్రమే తాము తర్కించామని కూడా శ్రీ పాటిల్ చెప్పారు.

కృష్ణాజలాల వివాదాన్ని ట్రిబ్యునల్‌కు ఎప్పుడు పంపించేది చెప్పడం తనకు కష్టమని అయన అన్నారు.

ఢిల్లీ ఇర్విన్ ఆస్పత్రి నర్సుల సమ్మె విరమణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 — ఇర్విన్ ఆస్పత్రి నర్సులు నిన్న సాయంత్రంనుంచి సమ్మెను విరమించారు.

పాదక బాధకాలను పరిశీలించగలమని, ప్రభుత్వం రక్షణ కల్పించగలదని కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ జె. జె. షా హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించారు.

ఫాదర్ ఫెరర్‌ను రాష్ట్రం నుంచి పంపించాలని ఇద్దరు విద్యార్థుల నిరశన దీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 6— స్వాతంత్ర్య మతబోధకుడు ఫాదర్ ఫెరర్‌ను ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్ళగొట్టాలని కోరుతూ విద్యార్థులు శ్రీటి నిరసించారట. శంకరీయ నిలీకరణాల ఆవరణలో మొన్నటి నుంచి దాంటారి నిరశన దీక్ష ప్రారంభించారు.

జలుబులు, ఫ్లూతో జబ్బుపడడం నాకు కుదరదు.

అంటున్నారు శ్రీమతి సంతోలా పెట్నాండెస్, ఒక ప్రైవేట్ నర్సు

అనాసిన్ నాకు శీఘ్రంగ నివారణ నిచ్చేటంత శక్తిగలది

అనాసిన్ పిల్లలకు కూడ నమ్మకమైనది

తలనొప్పి, జలుబు, ఫ్లూ, ఒళ్ళునొప్పులు, పంటినొప్పి, కీళ్ళనొప్పులకు అనాసిన్ తీసుకోండి.

అనాసిన్ శక్తిగల, నమ్మకమైన నొప్పి నివారిణి

Head User: Geoffrey Meagers & Co Ltd

వసంతంలో హాయిగా చల్లగా నడిచేందుకు ప్రత్యేకమైన జోళ్లు

20 వరోజు

నిద్రకంటిని ఉల్లాసం
హద్దులు మీరని శృంగారం
సభ్యతదాటని హాస్యం చూడాలంటే
వాహినీవారి "బంగారుపంజరంలో"
చూడండి!



వాహినీవారి
బంగారుపంజరం
నిర్మాత-దర్శకుడు: బి.యస్.రెడ్డి
ఏప్రిల్ 11 మొదలు హైదరాబాద్-దీపక్, సికిందరాబాద్-మనోహర్
వరంగల్-మాయ, నిజామాబాద్-మేఘన్, ఖమ్మం-ప్రభాత

హైవే డ్రైవర్
ఎంత దూరమైనా ఆగకుండా పోతూనే వుండగలడు

డన్‌లప్ హైవే టైరు విశిష్టమైన ప్రత్యేక పద్ధతిలో తయారుచేయబడినందున ఎంతదూరం ప్రయాణంచేసినా వేడెక్కదు. కాగా మధ్యలో ఆగవలసిన పని వుండదు. అందుచేత ప్రయాణంలో ఆలస్యం జరగదు. అదనపు హెవీ డ్యూటీ కేసింగ్ ఎక్కువ బరువులు తోలడానికి—ఆ విధంగా ప్రతి ట్రిప్పుకు మీకు ఎక్కువ లాభం సమకూర్చడానికి—
ఎక్కువసార్లు రీట్రెడ్‌లు చేయడానికి అనువైనది

డన్‌లప్ హైవే
గట్టిదేగాక, నడిచినంతసేపు వేడెక్కకుండా వుండేది

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Narla Venkateswara Rao.